జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 15 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 191 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:29 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేను అధికారాన్ని అనుభవించేందుకు రాలేదు

- ఆరు నెలలకు మించి ఈ పదవిలో ఉండబోను
- ప్రజల మద్దతు లేకపోతే విజయం సాధించలేం
- నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రి సుశీలా కర్కీ

సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో అట్టుడికిన నేపాల్ తాత్కాలిక

మిగతా1 2లో..

## మహిళా సాధికారతతోనే వికసిత్ భారత్

- మహిళలు అని రంగాల్లో రాణించాలి
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక వ్యాఖ్యలు

మహిళలు విద్యావంతులై, స్వావలంబన సాధించినప్పుడే భారత్ సమ్మిళిత, అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు.

మిగతా 2లో..



# భారత్ ఏకపక్ష విజయం

- టీమిండియా సూపర్ విక్టరీ
- పాక్‌పై మరోసారి భారత్ దూకుడు
- 7 వికెట్ల తేడాతో ఘన విజయం
- అద్భుతంగా రాణించిన భారత స్పిన్నర్లు
- 25 బంతులు మిగిలి ఉండగానే విక్టరీ
- సూర్యకుమార్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్

అనుకున్నట్లుగానే పాకిస్థాన్ పై భారత్ ఏకపక్ష విజయం సాధించింది. అంతర్జాతీయ వేదికలపై అన్ని విభాగాల్లో సత్తా చాటి తన మార్కును చూపించింది. భారత అభిమానుల మనసు పులకరించేలా పాక్ ను చిత్తుచిత్తుగా ఓడించింది. దాయాదుల సమరంలో మరోసారి పాకిస్థాన్ పై భారతే పై చేయి సాధించింది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ లీగ్ మ్యాచ్ లో భారత్ అద్భుత విజయం సాధించింది. అన్ని రంగాల్లో సత్తా చాటిన యువ టీమిండియా.. పాక్ ను 7 వికెట్లతో మట్టికరిపించింది.

అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ ను బ్యాటర్లు నిరాశ పర్చారు. భారతబౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్ షాహిబ్ జాదా ఫర్హాన్ (44 బంతుల్లో 40, 1 ఫోర్, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. అనంతరం ఛేజింగ్ ను మిగతా 12లో..

# అభ్యర్థి ఎంపిక ఏఐసీసీ నిర్ణయం

- బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి
- నాకు ఎప్పటికప్పుడు నివేదికను అందించాలి
- నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కాంగ్రెస్ కసరత్తు!?
- పలువురితో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం
- గెలుపే లక్ష్యంగా నేతలకు దిశానిర్దేశం



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, పార్టీ గెలుపు వ్యూహాలపై దృష్టి సారించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం అనుసరించాల్సిన ప్రణాళికలపై ఆయన పార్టీ ముఖ్య నేతలతో నేడు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ఇన్‌ఛార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం మిగతా 2లో..

# పాకిస్థాన్‌కు వంతపాడుతోన్న కాంగ్రెస్

- జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి మద్దతు
- ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచింది
- అసోంలో చొరబాటుదారులకు రక్షణ కల్పించింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శ




కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ భద్రతను పణంగా పెట్టి, జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసి కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌కు కొమ్ముకాసిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని మోదీ ఆరోపించారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం పెట్రేగిపోయింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, మన సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీసేలా పాకిస్థాన్ వాదనలకు కాంగ్రెస్ వంత పాడింది. మన సైన్యానికి అండగా నిలవాల్సింది పోయి, పాక్ సైన్యానికి మద్దతుగా నిలిచింది" అని ప్రధాని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారి మిగతా 12లో..

# ఖాకీ, ఖద్దర్ రెండూ నాకు సమానమే

- పార్టీ మారినా, భావజాలం మారలేదు
- సరైన దిశలోనే ముందుకు సాగుతా
- బహుజనుల హక్కుల కోసం పోరాడుతా
- కవితకు పూర్తిస్థాయి అవగాహన లేదు
- కాంగ్రెస్, బీజేపీ ప్రభావితం చేస్తున్నాయి
- బీఆర్ఎస్‌లో బహుజనులకు స్థానం

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



తాను పార్టీ మారినా, భావజాలం మాత్రం మారలేదని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఖాకీ, ఖద్దర్ రెండూ తనకు సమానమని, ఏ వేదికలో ఉన్నా సరైన దిశలోనే ముందుకు సాగుతానని తెలిపారు. బహుజన వర్గాల హక్కుల కోసం పోరాటం తన జీవిత లక్ష్యమని, చివరి శ్వాస వరకు అదే దిశగా కృషి చేస్తానని చెప్పారు.తెలంగాణ రాజకీయాల్లో కొత్త దిశగా అడుగులు వేస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. తన ప్రయాణం, తన ఆలోచనలను టీవీ9 తెలుగు మేనేజింగ్ ఎడిటర్ రజినికాంత్ చేసిన క్రాస్ ఫైర్ ఇంటర్వ్యూలో స్పష్టంగా వెల్లడించారు. పోలీస్ ఖాకీ నుంచి రాజకీయ ఖద్దర్ దాకా తన ప్రయాణం గురించి చెబుతూ.. తాను ఎవరి చేతిలోనూ బంధీ కాలేదు, విముక్తుణ్ని అయ్యానన్నారు. కేసీఆర్, కేటీఆర్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు చెప్పారు. %దీ=హా%లో ఎవరూ తనపై పెత్తనం చేయరని, తాను పార్టీ కోసం కాదు, బహుజన వర్గాల కోసం మిగతా 2లో..

# కుండపోత

## హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

## గంటలో 12 సెంటీమీటర్ల రికార్డు స్థాయిలో..

- నగరంలో పలు ప్రాంతాలు జలమయం
- నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు!
- చాలాచోట్ల తప్పని ట్రాఫిక్ ఇక్కట్లు
- గంటల తరబడి నిలిచిన వాహనాలు
- పలు జిల్లాలకు ఆరెటంజ్ అలర్ట్ జారీ
- మరో 3 రోజులు కొనసాగే అవకాశం



పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో మరో మూడు రోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. ఆగస్టు నెలలో వర్షాలు తెలంగాణలో పలు జిల్లాల ప్రజలను వణికించాయి. గత రెండు మూడు రోజులనుంచి వరుణుడు ప్రతాపం చూపుతున్నాడు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. శనివారం నాడు 5 జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. 19 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో పలు జిల్లాల్లో మధ్యాహ్నం వరకు ఎండ కనిపించింది. పొడివాతావరణం ఉండటంతో వర్షాలు లేవనుకున్నారు. కానీ ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దట్టమైన మేఘాలు ఆకాశాన్ని కమ్మేశాయి. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు మొదలయ్యాయి. నగరంలోని మియాపూర్, కూకట్ పల్లి, మిగతా 12లో..

## యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన మాజీ మంత్రి



రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. కొద్దిరోజులుగా యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఎక్కడ చూసినా తెల్లవారు జామునుంచే యూరియా కోసం భారీగా క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి.. క్యూలైన్‌లలో చెప్పులు, ఆధార్ కార్డులు ఉంచి యూరియా

మిగతా 12లో..

## పాకిస్థాన్‌లో జల విలయం..


### పలు చోట్ల క్లౌడ్ బరస్ట్ 220 మంది మృతి, వరదల్లో పలువురు

మన దేశంలోనే కాదు.. పక్కనే ఉన్న మన శత్రుదేశాన్ని వరుణుడు ఒదలడం లేదు. ఇప్పటి మన దేశంలో ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్ నేపథ్యంలో కొండ చరియలు విరగిపడ్డాయి. తాజాగా పాకిస్థాన్ లో పలు చోట్ల క్లౌడ్ బరస్ట్ జరిగింది. దీంతో పాకిస్తాన్ లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో పలు

మిగతా 12లో..

# నేటినుండి కాలేజీలు బంద్

- ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలపై నిరసన
- టెండర్లపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల చదువుపై లేదా!?
- ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణం
- రెండేళ్లుగా నిధులు విడుదల చేయలేదు
- మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శ



తెలంగాణలో నేటి నుంచి కాలేజీలు బంద్ కానున్నాయి. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వంతో జరిపిన ఫలించకపోవడంతో కాలేజీల యాజమాన్యాల సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 15, నేటి నుంచి ఇంజినీరింగ్, ఇతర వృత్తివిద్యా కాలేజీలు మూతపడనున్నాయి. ఇక ఎల్లుండి నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు బంద్ కానున్నాయి. తమకు 8 వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని.. వెంటనే వెంటనే రూ.1,200కోట్లు విడుదల చేయాలని కళాశాలల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలపై చర్చించేందుకు ప్రభుత్వం ఆదివానం సాయంత్రం కాలేజీ యాజమాన్యాలను సమావేశానికి పిలిచింది. సోమవారం నుంచి ప్రారంభం కానున్న కళాశాలల బంద్ పిలుపు నేపథ్యంలో ఈ భేటీ కీలకంగా మారింది.

మిగతా 2లో..

# సంపాదకీయం

## సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్మపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# నేటినుండి కాలేజీలు బంద్



మొదటిపేజీ తరువాయి..

మరోవైపు తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, వేలాది విద్యాసంస్థల మనుగడ ప్రమాదంలో పడిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని, ఇది సిగ్గుచేటని ఆయన విమర్శించారు. హరీశ్ రావు స్పందిస్తూ... "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు మూతపడే దుస్థితి నెలకొంది. సుమారు 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు సైతం వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఫీజు బకాయిల కోసం సోమవారం నుంచి విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. "ఉద్యోగులకు జీతాలు, విద్యార్థులకు ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి, కమిషన్లు వచ్చే ప్రాజెక్టులకు మాత్రం లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నారు?

మూసీ సుందరీకరణకు రూ. 1.50 లక్షల కోట్లు, ఫ్యూచర్ సిటీకి రూ. 20 వేల కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూ. 25 వేల కోట్ల టెండర్లు పిలిచేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయల టెండర్లపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల చదువుపై ఎందుకు లేదు?" అని హరీశ్ రావు నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, తమ హయాంలో పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయాల్లోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపలేదని గుర్తుచేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రూ. 20 వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో హామీ ఇచ్చి కూడా ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఫీజులు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని హరీశ్ రావు అన్నారు. "అద్దెలు, కరెంట్ బిల్లులు కట్టలేక, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు సతమతమవుతున్నాయి. మరోవైపు, ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు నిలిపివేస్తుండటంతో వారు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ముఖ్యమంత్రి అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని, యూడైస్ రిపోర్టు ప్రకారం ఈ ఏడాది 47 వేల మంది విద్యార్థులు తగ్గారని ఆయన ఆరోపించారు.

ఎన్నికల మేనిఫెస్టోలో గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మరో పెద్ద పోరాటానికి సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అభ్యర్థి ఎంపిక ఏఐసీసీ నిర్ణయం



మొదటిపేజీ తరువాయి..

ప్రతి నాయకుడు, కార్యకర్త పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ చేర్చాలని, బూత్ స్థాయి నుంచి పటిష్టంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు."నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందనే భరోసాను ప్రజలకు కల్పించాలి. అభ్యర్థి ఎవరనేది ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నిర్ణయిస్తుంది. కానీ, అభ్యర్థి ఎవరైనా పార్టీని గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కూడా ఆయన సూచించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా సమీక్ష నిర్వహించడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. కాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కేవలం టికెట్ ఆశించడమే కాకుండా, తాను గెలిస్తే మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన పార్టీ అధిష్ఠానానికి షరతు విధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన అంజన్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో తాను పోటీ చేయాలని స్థానిక ప్రజలు బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. "నా ఓటు కూడా ఇక్కడే ఉంది. నేను స్థానికుడిని. గతంలో సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు గెలిచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను" అని ఆయన గుర్తుచేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తాను అండగా నిలిచానని, ఇప్పుడు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న తమ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం దక్కలేదని అంజన్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అందుకే తనకు జూబ్లీహిల్స్ టికెట్‌తో పాటు, గెలిచిన తర్వాత మంత్రి పదవి కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్‌కు యూత్ కాంగ్రెస్ కోటాలో ఎంపీగా అవకాశం కల్పించారని, అతడు నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేశాడని చెప్పారు. మరోవైపు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అధిష్ఠానం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ నుంచి తనకు ఇంకా ఎలాంటి నోటీసులు అందలేదని ఆయన తెలిపారు. నోటీసులు వచ్చాక అన్ని అంశాలు పరిశీలించి తగిన సమాధానం ఇస్తానని దానం నాగేందర్ పేర్కొన్నారు.



# ఖాకీ, ఖద్దర్ రెండూ నాకు సమానమే


పనిచేస్తానని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రావడమే కాకుండా, తన సిద్ధాంతాన్ని కొనసాగించడమే తన ప్రధాన లక్ష్యం అని ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. "మొదట్నుంచీ నాది బహుజన నినాదమే. నేను పార్టీ మార్చానేమో గాని భావజాలం మార్చుకోలేదు" అన్నారు. %దీ=ా%లో బహుజన విధానానికి అవకాశం ఉందని, గతంలో ఈ పార్టీ కూడా అణచివేతకు వ్యతిరేకంగానే పుట్టిందని గుర్తుచేశారు. "బహుజన రాజ్యం రావాలంటే దళితులే సీఎం కావాలని లేదు" అని స్పష్టం చేస్తూ.. సమాజంలో సమానత్వమే తన లక్ష్యమన్నారు. %దీ=ా%లో తనకు ఎక్కువ స్వాతంత్ర్యం ఉందని చెప్పారు. %దీ=ా%తో పొత్తు పెట్టుకున్న మరుసటి రోజే రద్దు చేసుకోవాలని %దీ్రా% పెద్దల నుంచి కబురు వచ్చిందని, అందుకే బయటకు వచ్చినట్లు వివరణ ఇచ్చారు. కవితపై కేసుల గురించి మాట్లాడుతూ%ూ% ఆమెను అకారణంగా జైల్లో పెట్టారని ఆరోపించారు. జైలు జీవితంతో కవిత చాలా కుంగిపోయారని, కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండడం మంచిదని సూచించారు. కాంగ్రెస్, బీజేపీలు కవితను నడిపిస్తున్నట్లు అనిపిస్తోందని, ఆమె చెప్పిన దాంట్లో సగం మాత్రమే నిజమని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. తాను చూసిన సీఎంలలో కేసీఆర్ చాలా పెద్ద విజనరీ అన్నారు. కేసీఆర్ ఎవరినీ రక్తసంబంధం ఆధారంగా చూడరని, తెలంగాణ ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమని స్పష్టం చేశారు. అప్పట్లో కాన్షీరామ్, ఇప్పుడు కేసీఆర్.. ఇద్దరూ గొప్ప లీడర్లు అని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై స్పందిస్తూ.. చట్టప్రకారం దేశభద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేయొచ్చని చెప్పారు. %ూ×ు% ఆరోపణలను ప్రూవ్ చేయలేకపోతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ కోసం ఈ డ్రామా ఆడుతోందని విమర్శించారు. స్వేరోస్ ఇంకా యాక్టివ్‌గా ఉందని.. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే స్వేరోస్ కోసం వందరెట్లు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిర్పూర్ తనకు ప్రత్యేకమైన ప్రదేశమని, అక్కడి అణచివేతను తొలగించడమే తన ధ్యేయమన్నారు. సీఎం పదవిని ఆశించడం లేదని, పార్టీ ఇచ్చే బాధ్యతలను మాత్రమే నిర్వర్తిస్తానన్నారు. రాజకీయాలు కేవలం పదవుల కోసం కాదని, తన ప్రాణం చివరి వరకూ బహుజన వర్గాల కోసం పోరాడుతానని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. కల్వకుంట్ల కవిత 163 రోజుల జైలు శిక్ష గురించి, తెలంగాణలోని సామాజిక న్యాయం అభివృద్ధిపై చర్చించారు. కవితకు సామాజిక తెలంగాణపై అవగాహన లేదని, సామాజిక విప్లవం కాలానుగుణంగా మెరుగుపడుతుందని వెల్లడించారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో గురుకుల పాఠశాలలు, బీసీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళిత బంధు వంటి ప్రభుత్వ పథకాలను ప్రవీణ్ కుమార్ ప్రస్తావించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కవితను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. కాగా తన వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎక్కడున్నా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. బహుజన సమాజవాది పార్టీ (బిఎస్పీ) లో చేరిన తర్వాత తనకు ఎదురైన అనుభవాలను, తరువాత భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరిన తర్వాత పొందిన స్వేచ్ఛను ప్రస్తావించారు. తాను ఏం మాట్లాడాలనుకున్నా.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా.. ముందుకు వెళ్లే స్వేచ్ఛ %దీ=ా%లో లభించిందన్నారు. బిఎస్పీ కంటే బిఆర్ఎస్ లో బహుజనులకు మంచి స్థానం ఉందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

మొదటిపేజీ తరువాయి..

# పాకిస్థాన్‌కు వంతపాడుతోన్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

గొంతును కాంగ్రెస్ బలోపేతం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అసోంలోని మరో ప్రాంతమైన గోలాఘాట్‌లో జరిగిన సభలో చొరబాట్ల అంశాన్ని మోదీ ప్రస్తావించారు. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు రక్షణ కల్పించిందని విమర్శించారు. దీనివల్ల అసోం జనాభా స్వరూపంలో పెను మార్పులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యతిరేక శక్తులను కాపాడటమే కాంగ్రెస్ విధానమని ఆయన ఆరోపించారు. 1962 చైనా యుద్ధం నాటి పరిస్థితులను కూడా మోదీ గుర్తుచేశారు.




"అప్పటి ప్రధాని నెహ్రూ అనుసరించిన విధానాల వల్ల చైనా సైనికులు దూసుకువస్తున్నప్పుడు అసోంను, ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది. ఆనాటి నిర్లక్ష్యం మిగిల్చిన గాయాలు అసోం ప్రజల మనసుల్లో ఇంకా పచ్చిగానే ఉన్నాయి" అని మోదీ అన్నారు. అయితే, తమ బీజేపీ ప్రభుత్వం అసోంను చొరబాటుదారుల నుంచి విముక్తం చేసేందుకు కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. స్థానిక గిరిజనుల హక్కులను కాపాడేందుకు వారికి భూమి పట్టాలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన వివరించారు.



## నేను అధికారాన్ని అనుభవించేందుకు రాలేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు సుశీలా కర్కీ. రాజధాని కాఠ్‌మండూలోని సింగా దర్బార్‌లోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. దీంతో నేపాల్‌కు తొలి మహిళా ప్రధానిగా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ ఘనత వహించారు. ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడిన ఆమె, ఆందోళనల్లో భాగంగా ఆస్తులను ధ్వంసం చేసిన ఘటనపై దర్యాప్తు చేపడతామని స్పష్టం చేశారు. తాను అధికారాన్ని అనుభవించేందుకు రాలేదని తెలిపారు. ఆరు నెలలకు మించి ఈ పదవిలో ఉండబోమని, ఆ తర్వాత కొత్త పార్లమెంట్‌కు బాధ్యతలను అందిస్తామని చెప్పారు. ఈ సమయంలో మీ మద్దతు లేకపోతే విజయం సాధించలేమని అభిప్రాయపడ్డారు. అంతకుముందు శనివారం తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు పార్లమెంటు ఎన్నికలపై అధ్యక్ష కార్యాలయం కీలక



ప్రకటన చేసింది. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నూతన ప్రధాని కార్కీ సిఫార్సు మేరకు దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఇప్పటికే పార్లమెంటును రద్దు చేశారు. నూతన ప్రధాని సుశీలా కార్కీ ఆదివారం కొద్దిమంది మంత్రులతో క్యాబినెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గం కూర్పు విషయమై జెన్-జడ్ ప్రతినిధులతో చర్చిస్తున్నారు. హోం, విదేశాంగ, రక్షణ తదితర శాఖలు ఆమె చేతిలోనే ఉండనున్నట్లు చెబుతున్నారు. ఇటీవలి ఆందోళనల్లో ప్రధానమంత్రి కార్యాలయం దగ్ధమైన నేపథ్యంలో సింగ్ దర్బార్ కాంప్లెక్స్‌లో హోంశాఖ కోసం కొత్తగా నిర్మించిన భవనం నుంచి పాలన కొనసాగించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.సుశీలా కర్కి 1952 జూన్ 7న విరాట్‌నగర్‌లో జన్మించారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె, తొలుత ఉపాధ్యాయురాలిగా పని చేశారు. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో ప్రవేశించారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మచ్చలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016లో నేపాల్ సుప్రీంకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అందుకున్నారు. ఫలితంగా నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. తాజా ఉద్యమంలోనూ ఆమె కీలక పాత్ర పోషించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీతో స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

## మహిళా సాధికారతతోనే వికసిత్ భారత్

మహిళా నేతృత్వంలో సాగే అభివృద్ధే 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి బలమైన పునాది అని ఆయన అన్నారు. తిరుపతిలో తొలిసారిగా నిర్వహిస్తున్న పార్లమెంటు, రాష్ట్రాల మహిళా సాధికారత కమిటీల జాతీయ సదస్సును ఆయన ఆదివారం ప్రారంభించారు. 'వికసిత్ భారత్ కోసం మహిళా నేతృత్వంలో అభివృద్ధి' అనే ప్రధాన అంశంతో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతోంది. మహిళల అవసరాలకు తగిన బడ్జెట్ రూపకల్పన, ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా మహిళలను శక్తివంతం చేయడం వంటి కీలక అంశాలపై ఇందులో చర్చిస్తారు. ఈ జాతీయ సదస్సుకు 20కి పైగా రాష్ట్రాల నుంచి చట్టసభల



ప్రతినిధులు, విధాన రూపకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ, దేశ ప్రగతిలో మహిళా సాధికారత, శిశు సంక్షేమం అనేవి సాధారణ అంశాలు కాదని, అవే దేశానికి పునాదులని స్పష్టం చెప్పారు. పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు ప్రతి స్థాయిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆయన ఆకాంక్షించారు. చట్టాలు, విధానాల రూపకల్పనలో మహిళల పాత్ర పెరిగినప్పుడే వారు చారిత్రకంగా ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించగలరని తెలిపారు. ప్రభుత్వ నిబద్ధతకు 'నారీశక్తి వందన్ అధినియమ్' బిల్లు ఒక చారిత్రక నిదర్శనమని ఓం బిర్లా కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో ఆమోదం పొందిన తొలి బిల్లు ఇదేనని గుర్తుచేశారు. ఈ చట్టం ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే కొత్త తరం మహిళా నాయకులను సిద్ధం చేస్తుందని ఆయన వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ ఛైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు, రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదిగి దేశ నిర్మాతలు కావాలి

**– కావేరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అప్పల చక్రధారి**







**ఖానాపూర్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదిగి దేశ నిర్మాతలుగా మారాలని విద్యతో పాటు ఆరోగ్యాన్ని పెంపోందించుకోవాలని కావేరి ఫౌండేషన్ చైర్మన్ డా. అప్పాల చక్రదారి తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలుర)ఖానాపూర్‌లో నిర్వహిం చిన విద్య ఆరోగ్య అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, వక్తగా డాక్టర్ అప్పాల చక్రదారి పాల్గొన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యతను ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులలో మూఢనమ్మకాలను తొలగించే విధంగా ఉదాహరణలతో సహా అవగాహన కల్పించారు. శాస్త్రీయంగా ఆలోచించి, అవగాహన కలిగే విధంగా విద్యను అభ్యసించాలని విద్యార్థులు చైతన్యవంతులు కావాలని తెలిపారు. విద్యార్థులకు చాలామందికి స్కేబీస్ (గోకుడు) వ్యాధి ఉందిని, కొద్దిమందికి రక్తం హీనత ఉందిని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి వారిలో ఉన్నా చర్మ వ్యాధులకు డా.అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందులు ఉచితంగా అందిం చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల హనుమంతు పాల్గొన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, సరిత, మహేష్, యశోద మన, అప్పాల కావలి ఫౌండేషన్ సభ్యులు దీపక్, రవి, అతిక్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


## 4 కొత్త అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పాత తాలూకాలోని ఖానాపూర్ మండలం దాస్ నాయక్ తండ బాదనకుర్తిలలో కడెం మండలంలోని సారంగాపూర్ పెంబి మండలంలోని మందపల్లి గ్రామాల్లో కొత్త అంగన్వాడి భవన నిర్మాణాలకు నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ ఆదివారం వేరువేరు కార్యక్రమాల్లో శంకుస్థాపనలు భూమి పూజ చేశారు ఒక్కో అంగన్వాడి భవనానికి 12 లక్షల చొప్పున మంజూరు అయ్యాయని శాశ్వత భవనాల నిర్మాణం వల్ల అంగన్వాడి విద్యార్థులకు టీచర్లకు స్వయం ప్రతిపత్తి కలుగుతుందన్నారు అంగన్వాడీల్లో అందించే ఆహార పదార్థాలను నిల్వ ఉంచుకొని పంపిణీ చేయడం సులభతరం అవుతుందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు వేర్వేరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ ఆత్మ చైర్మన్ తోట సత్యం లతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పిఎఫ్ కార్మికులకు పెన్షన్ మంజూరు

**– ఆన్లైన్ విధానాన్ని వెంటనే ప్రారంభించాలి**





**నిర్మల్, సెప్టెంబర్ 14, ప్రజాజ్యోతి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మందపెల్లి గ్రామంలో ఈరోజు సీఐటీయూ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బీడీ కార్మికుల సమస్యపై ముఖ్యఅతిథిగా బొమ్మెనసురేష్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతు పీఎఫ్ ఉన్న పతి కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి, ఆన్లైన్ వెంటనే ప్రారంభించాలి,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4016 పెన్షన్‌ను తక్షణం అమలు చేయాలి. నిర్మల్ జిల్లాలో ఈ ఎస్ ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి,పెన్షన్ కోసం ఆన్లైన్ విధానం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4016 పెన్షన్ తక్షణం అమలు చేయాలి. రాజీనామా చేసిన కార్మికులందరికీ పెన్షన్, బకాయిలు వెంటనే చెల్లించాలి. పిఎఫ్ ఉండి బీడీ పెన్షన్ కోసం ఆన్లైన్ అప్లై చేసుకొని వేల మంది కార్మికులు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. బీడీ కార్మికులకు టేకేదార్ 1000 బీడీకి 250 మాత్రమే చెల్లిస్తున్నాడు, ఏప్రిల్ నెల నుంచి 12 డి ఏ రూపాయలు పెరిగింది,బీడీ కార్మికులకు 1000 బీడీ లకు 262 రూపాయలు టేకేదర్ కార్మికులకు చెల్లించాలి కార్మికుల నుంచి శ్రమ దోపిడీ చేస్తున్నారు. తెలంగాణ బీడీ %ఇ% సిగార్ వర్కర్స్ యూనియన్, సిఐటియు, జిల్లా అధ్యక్షులుగా పి గంగామణి,పరస.ప్రవీణ గ్రామ అధ్యక్షురాలు, కార్యదర్శి మల్లేశ్వరి, కోశాధికారి అనూష, ఉపాధ్యక్షులు అక్షర,సహాయ కార్యదర్శి యోగిత, సప్న, రాజలక్ష్మి, సుజాత, లావణ్య సిఐటియు నాయకులు లింగన్న, వందన, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దిక్కు నీవని మొక్కి వాగులోకి వెళ్తే మళ్ళీ మహిమలతో రప్పించగలవా?

**– ఏమి రాత రాసవయ్యా తలుచుకుంటేనే తల్లడిల్లు తున్నాము – కటిక చేదు జ్ఞాపకాలు మళ్ళీ రావొద్దు ఈశ్వరా!**
**– తుది కన్నీటి వీడ్కోలు! గ్రామంలో నలుగురి మృతదేహాలకు దహన సంస్కారాలు**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** దాబా గ్రామంలో ఘటనకు తగ్గ ఈ పాటే గుర్తొస్తుంది. రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా రక్త బంధం విలువ నీకు తెలియదురా నుదుటి రాతలు రాసే ఓ బ్రమ్మ దేవా తల్లి మనసేమిటో నీవు ఎరుగావురా తెలిసుంటే చెట్టంత నా గణేశు కొడుకును తెచ్చియ్యా గలవా తెలిసుంటే చెట్టంత నా శశికళ బిడ్డను తెచ్చియ్యా గలవా నా మహేశ్వరి నా బిడ్డని నీ మహిమలతో తెచ్చియ్యా గలవా రక్త బంధం విలువ నీకు తెలియదురా పువ్వులో పువ్వునై నీ పూజ జెశాను నీరునై నీ అడుగు పాదాలు కడిగాను ఒక్కపోద్దులు ఉంటు ముడుపు చెల్లించాను దిక్కు నీవని మొక్కి దీమాగ ఉన్నాను.మళ్ళీ మహిమలతో కనుమరుగైనా నిర్మల బాయిని ప్రాణాలతో పుట్టించగలవా ఈశ్వరా అమ్మా అని పిలుపుకై అల్లాడి పోయాను చిన నోట తొలిసారి అమ్మ అని పలికితే ఆడ జన్మను నేను గెలిచానుకున్నాను పురిటి నొప్పుల బాధ ఈశ్వరా నీ పార్వతిని అడగరా శంకరా అనే ఈ గానం ఎంతో కఠినమైన గుండెల్ని సైతం కన్నీళ్లతో పిండేస్తుంది. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం దాబాలో శనివారం వాగులో పడి ప్రమాదవశాత్తు మరణించిన నిర్మలబాయి,మహేశ్వరి, శశికళ, గణేష్ లకు స్వగ్రామమైన దాబాలో ప్రజలు ఆదివారం తుది కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామంలో మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహిం చారు. కుటుంబ సభ్యులు, బంధువులు, ఇతర గ్రామస్తులందరూ తండోపతండాలుగా తరలివ చ్చారు. మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇలాంటి ఘటన పహవారికి కూడా రావొద్దని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆ గ్రామ ప్రాంతమంతా ఈ నలుగురి మరణంతో ఉలిక్కిపడింది. దహన సంస్కారాలతో జనాలతో కిక్కిరిసిపోయింది. ఏమి రాత రాసవయ్యా దేవుడా అంటూ పలువురు, స్థానికులు మృతదేహాలను చూసి కుటుంబ సభ్యుల,బంధువుల రోధనలు విని నొసళ్లు కొట్టుకున్నారు.

గుండెలు బాదుకున్నారు. ఇదంతా చూసిన అక్కడి జనం కన్నీటి శోకసంద్రంలో మునిగిపోయారు. ఏంది ఈ విషాద ఘటన అని దేవుడిని ప్రాధేయపడ్డారు. కనుమరుగు అవుతున్న ఆ మృతదేహాలను చూసి ఒక్కసారి లే అంటూ రోధిస్తున్నా రోధనలు మరువని కటిక చేదు జ్ఞాపకాలు మళ్ళీ రావొద్దని ఆ దేవుడ్ని వేడుకోవడం తప్పితే చేసేది ఏం లేదని ప్రజానీకం వారిని ఓదార్చారు.ఆగని రోధనలు మళ్ళీ రాని ఆ ప్రాణాలు.

## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

**– గడ్డం వెంకటేష్, గొడిసెల కార్తీక్, డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి నాయకులు**




**వాంకిడి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి నిజమైన పోరాట చరిత్రను తప్పుదోవ పట్టిస్తోందని డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, గొడిసెల కార్తీక్ అన్నారు. ఆదివారం స్థానిక మాలీ సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు టికానంద్ అధ్యక్షతన జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్ లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కనీసం పాత్ర లేని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు విలీనం అని, విమోచనం అని చరిత్రను వక్రీకరించి చెబుతున్నారు అని, ఇదే కాకుండా రజాకార్, కేరళ స్టోరీ కశ్మీర్ ఫైల్ పేరుతో తప్పుడు చరిత్రను ఆధారంగా చేసుకొని చిత్రాలు నిర్మించి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు అని వారు అన్నారు. కనీసం ఎలాంటి పాత్రలేని వాళ్ళు మేము వారసులం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజకీయ స్వలాభం కోసం నేటి తరం యువతకు చరిత్రను తప్పుగా చూపించే ప్రయత్నంలో ముందు ఉందని వారు అన్నారు. ఆర్ ఎస్ ఎస్ బీజేపీ ప్రతీ సందర్భాలలో చరిత్రను తప్పు పట్టిస్తుంది అని వారు అన్నారు. వేల మంది చనిపోయారు, వేల గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందాయి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు ఇది కమ్యూనిస్టుల పోరాటంతో జరిగింది వాస్తవ చరిత్రను పక్కకు పెట్టి సాయుధ రైతాంగ పోరాట చరిత్రను హిందూ ముస్లిం పోరాటంగా చూపిస్తున్నారు అని వారు అన్నారు. ఇప్పటికైనా మేధావులు, ప్రజాతంత్ర వాదులు బిజెపి కాంగ్రెసు తప్పుడు విధానాలను వ్యతిరేకించాలని వారు అన్నారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా విచ్చలవిడిగా కొనసాగుతుంది, గంజాయి డ్రగ్స్ నుంచి యువతని కాపాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది, రాష్ట్రంలో ఎనలేని విధంగా 12 కోట్ల విలువగల మాదకద్రవ్యాలు దొరికాయి ప్రభుత్వం మాదకద్రవ్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం , దుర్గం నిఖిల్, సహాయ కార్యదర్శిలు, వడ్డూరి శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు జాడి తిరుపతి, శివ మరియు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి .మహేష్ మరియు గ్రామ మండల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలకత్తా కోల్ ఇండియా కార్యాలయం వద్ద బొగ్గు పెన్షన్ దారుల మహాధర్నా





**– సింగరేణి వ్యాప్తంగా మహా ధర్నాకు తరలిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులైన పెన్షన్ దారులు**
**– కోల్ మైన్స్ పెన్షన్ స్కీం**
**– 1998 చట్టాన్ని సవరించి బొగ్గు వేతన ఒప్పందంతో పాటు పెన్షన్ చెల్లించాలి**
**– 500 శాతం పెంచాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫారసులను అమలు పరచాలి**
**– ఈ ధర్నాపై పెదవి విప్పని జాతీయ, సింగరేణి కార్మిక సంఘాలు**

**మంచిర్యాల 14, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** నేడు కలకత్తా కోల్ ఇండియా కార్యాలయం వద్ద బొఉ గని పెన్షన్ దారుల మహాధర్నా. ఆ మహా ధర్నాకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులైన పెన్షన్ దారులు తరలి వెళ్లారు . కోల్ మైన్స్ పెన్షన్ స్కీం – 1998 చట్టాన్ని సవరించి బొగ్గు వేతన ఒప్పందంతో పాటు పెన్షన్ చెల్లించాలని, 500 శాతం పెంచాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫారసు ను అమలు పరచాలని, కనీస పెన్షన్ 15 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు .కాగా ఈ ధర్నాపై జాతీయ కార్మిక సంఘాలు కానీ, సింగరేణి లోని కార్మిక సంఘాలు కానీ స్పందించకపోవడం పట్ల విశ్రాంత ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు . కోల్ ఇండియా, అలాగే సింగరేణిలో పనిచేసి పదవి విరమణ పొంది పెన్షన్ స్కీమ్ 1998 చట్టం ప్రకారం నెలవారి పెన్షన్ తీసుకుంటున్న లక్షలాదిమంది మంది పెన్షన్ దారులు పెన్షన్ పెంపుదల కోసం పోరు బాట పట్టారు. నేడు కలకత్తాలోని కోల్ ఇండియా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి హాజరవుతున్నారు. తమకు పెన్షన్ పెంచాలని డిమాండ్ తో సింగరేణి తో పాటు దేశంలోని బొగ్గు గనుల్లో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు నేడు ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న శ్రీరాంపూర్, బెల్లంపల్లి,మందమర్రి, భూపాలపల్లి,, కొత్తగూడెం, రామగుండం,హైదరాబాద్ తదితర ప్రాంతాలలో నుంచి కోల్ కత్తాకు తరలి వెళ్లారు. సింగరేణి వ్యాప్తంగా మంచిర్యాల ,గోదావరిఖని, భూపాలపల్లి,కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో ఉన్న సింగరేణి పెన్షన్ దారుల సంఘాలు నేడు కలకత్తాలోని కోల్ ఇండియా కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాకు మద్దత్తుగా, సంఘీభా వంగా జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాలు చేస్తున్నారు . కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 చట్టం సవరించి బొగ్గు వేతన ఒప్పందంతో పాటు పెన్షన్ పెంచి చెల్లించాలని, కనీస పెన్షన్ 15 వేలకు పెంచాలని, అది కూడా కరువు భత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ చెల్లించాలని, కోల్ పెన్షన్ దారులు డిమాండ్ చేస్తున్నారు. తమకు ఆర్థిక భద్రత వైద్య సౌకర్యాలు కల్పించాలని కూడా కోరుతున్నారు. బొగ్గు గనుల పెన్షన్ స్కీం 1998 చట్టం అమలైన తర్వాత గత 27 ఏళ్ల క్రితం కనీస పెన్షన్ 350 గా నిర్ణయించారు.. అనేక ఉద్యమాల తర్వాత గత ఏడాది మార్చి 9న కనిస పింఛన్లు వెయ్యికి పెంచి గొప్పగా చెప్పుకున్నారు . సింగరేణి వ్యాప్తంగా చూసుకుంటే దాదాపు 8 నుంచి పదివేల వరకు వెయ్యి రూపాయలు పెన్షన్ పొందుతున్న సింగరేణి విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న అధిక ధరలకు అనుకూలంగా కరువు భత్యం లేని పెన్షన్ పెరకపోవడంతో సింగరేణి తో పాటు దేశవ్యాప్తంగా దాదాపు 5 నుంచి 6 లక్షల మంది పెన్షన్ దారులు దారిద్రరేఖకు దిగువన వారి కుటుంబాలతో ఆర్థిక భారంతో వారి జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. బొగ్గు గని కార్మికులకు పెన్షన్ ఉండాలని, వారి పదవి విరమణ తర్వాత అది వారికి జీవన ఆధారమవుతుందని అప్పట్లో ఈ పెన్షన్ స్కీమును 1998 లో తీసుకొచ్చారు. ఇది బాగానే ఉన్నా భవిష్యత్తులో పెన్షన్ పెంచాలని కరువు భత్యంతో కూడిన పెన్షన్ ను చెల్లించాలని కానీ ఆ స్కీములో అప్పట్లో పొందుపరచకపోవడం వల్ల చాలీచాలని పెన్షన్ పొందుతూ పదవి విరమణ పొందిన నల్ల సూర్యులు అనగా బొగ్గు గని విశ్రాంత ఉద్యోగులు తక్కువ పెన్షన్ పొందుతూ వారి జీవితాంతం అదే పెన్షన్ తో బ్రతుకులు వెళ్లదీయాల్సిన దినస్థితి. అందుకే పెన్షన్ పెంచాలని అది కూడా కరువు భత్యంతో కలిపి 50 శాతం చెల్లించాలని పెన్షన్ దారులు కోరుతున్నారు. పెన్షన్ మొత్తం పెంచాలని, మెరుగైన మధ్య సౌకర్యాలు కల్పించాలని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న విశ్రాంత పెన్షన్ తీసుకునే ఉద్యోగులు కేంద్ర మంత్రులకు, రాజకీయ నాయకులకు అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించారు. వారి ద్వారా హామీలు పొందారు గాని అమలు మాత్రం కాలేదు. ఇదిలా ఉండగా పార్లమెంటు ప్రతిపాదించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫారసు కూడా అమలుకు నోచుకోవడం లేదు. 2007 ముందు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు 500 శాతం పెన్షన్ పెంచాలని వినియోగదారుల ధర సూచికను బట్టి కరువు భత్యంతో కూడిన పెన్షన్ కోసం ప్రతి ఐదు ఏళ్లకోసారి పెన్షన్స్ ఎవరైనా చేయాలని కో ల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ను రద్దుచేసి బొగ్గు మంత్రి శాఖ ఆర్థిక మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా, సింగరేణి పెన్షన్ పండు రెగ్యులారిటీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని విశ్రాంత బొగ్గు గని ఉద్యోగులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే కోల్ ఇండియా సింగరేణి వార్షిక లాభాల్లో నుంచి రెండు శాతం నుంచి మూడు శాతం వరకు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కేంద్ర బడ్జెట్లో కోల్డ్ పెన్షన్ పండును కేటాయించాలని కూడా కోరుతున్నారు.. కోల్ పెన్షన్లు పెంచాలని రిటైర్డ్ ఉద్యోగులకు లేదా అధికారులకు ఒకే రకమైన వైద్య విధానాన్ని అమలుపరచాలని, మెడికల్ బిల్లులో ఇంబర్స్మెంట్ చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని రిటైర్డ్ ఉద్యోగులు కొడుతున్నారు. మరి నేడు కో ల్ ఇండియా ప్రధాన కార్యాలయము వద్ద భారీ ప్రదర్శనకు సిద్ధమవుతున్న బొగ్గు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, ఈ ప్రదర్శన కారణంగా కేంద్ర ప్రభుత్వం, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ,కార్మిక సంఘాలు ఎంతవరకు స్పందించి మానవతా దృక్పథంతో ఎన్ని సమస్యలను పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

## నేడు వైష్ణవనం కృష్ణాష్టమి మంగళవారం ఉట్టి పండుగ




**ఖానాపూర్ సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి) :** ప్రతి ఏట నిర్వహించే వైష్ణవ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేద పండితుల సూచనలతో నేడు సోమవారం కృష్ణాష్టమి 15న సోమ ఉట్టి పండుగ 16వ మంగళవారం సాయంత్రము 7 గంటలకు ఖానాపూర్ పట్టణంలో తెలంగాణా చౌక్ వద్ద స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం యొక్క ప్రధానాచార్యులు శ్రీమాన్ శ్రీ చక్రపాణి ఆగమ నరసింహా మూర్తి ని స్థానిక హిందూ ఉత్సవ సమితి సమిష్టిగా నిర్ణయించిన జరుగుతుందని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని శ్రీ కృష్ణ జన్మాష్టమిని భక్తి శ్రద్ధ లతో జరుకుని ఉట్టి పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు, మంత్రరాజ్యం సురేష్, ప్రధానకార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు, కోశాధికారి కరిపే శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి ప్రకటనలో అన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి చేయూత

**స్నేహ బంధాన్ని చాటుకున్న స్నేహితులు**



**జన్నారం, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** అనారోగ్యంతో బాధపడు తున్న స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేసి స్నేహ బంధాన్ని చాటుకున్న చిన్ననాటి స్నేహితులు.ఆనందం గా ఉన్నప్పుడు రావడం కాదు, ఆపదలో ఉన్నప్పుడు వచ్చినవారే నిజమైన స్నేహితులు. దానికి నిదర్శనమే వీరు. మండలంలోని బాదంపెల్లి గ్రామానికి చెందిన కవటం భూమన్న అనా రోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తనతో పాటు 1987–88 సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ముందుకు వచ్చి ఆయన ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూపాయలు 26 వేలు జమ చేసి ఆదివారం రోజున ఆయనకు అందచేసి చేయుతనిచ్చారు.ఈ కార్యక్రమంలో ద్యావరశెట్టి శ్రీధర్,మామిడి హరికృష్ణ, బోర్లకుంట సుభాష్,బాశెట్టి మనోహర్,గోలి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలి

**– అలియాస్ పేర్ల కార్మికుల సమస్యలు మానవతాదృక్పదంతో పరిష్కరించాలి**
**– వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి**
**– హెచ్ ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**మంచిర్యాల 14, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలని, దసరాకు ముందే బోనస్ కార్మికులకు అందజేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, కార్మిక నాయ కులు, కార్మిక కుటుంబాలతో సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కు పలు సమస్యల పై మెమోరాండం ఇచ్చారు. అలియాస్ పేర్లతో ఉద్యోగంలో చేరిన నలుగురు కార్మికులను డిస్మిస్ చేయడం దారుణమని వారికి ఉద్యోగాలు తిరిగి ఇవ్వాలన్నారు . మెడికల్ బోర్డు వల్ల నష్టపోయిన 54 మంది కార్మికుల వారసుల కోసం రీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, అలాగే గతంలో మాదిరిగా నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని, ఎలాంటి చదువు లేకున్నా డిపెండెంట్లకు ఉద్యోగలు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న క్లరికల్ పరీక్ష నిర్వహించాలి అని పరీక్షకు సిద్ధం అయినా అభ్యర్థులకు న్యాయం చేయాలి నిమ్స్ టారిఫ్ పేరిట నాణ్యమైన వైద్యం అందలేకపోతుంది దీని స్థానంలో సిజిఎచ్ఎస్ పాలసీ అమలు చేసి కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలని, భూనిర్వాసితులకు కంపెనీ లో ఉద్యోగం ఇచ్చే విధంగా పాలసీ చేయాలని, గతంలో 600 మంది భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశం కల్పించిన విధంగా ఇతరులకు కూడా ఉద్యోగం ఇవ్వాలని కవిత కోరారు.పెర్క్స్ అలవెన్సు పై టాక్స్ రద్దు చేయాలని, ప్రతి ఏరియాలో సిబిఎస్ఈ స్కూల్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు

## కామారెడ్డిలో శ్రీ సరస్వతి విద్యాపీఠం రాష్ట్రస్థాయి గణిత సాంస్కృతిక విజ్ఞాన మీట్ - 2025


**– సత్తాచాటిన మంచిర్యాల పట్టణ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాటశాల విద్యార్థులు**




**మంచిర్యాల 14, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గణిత సాంస్కృతిక విజ్ఞాన మీట్ 2025 ను ఈ నెల 12 నుంచి 14 వరకు కామారెడ్డి పట్టణం లో నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని సరస్వతి శిశు మందిరాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ పాఠశాల విద్యార్థులు విక్రమ్, రామ్ చరణ్ రాజేష్ లు గణితం విభాగంలో రాష్ట్రస్థాయి లో ప్రతిభ ఘనపరిచి బహుమతులను పొందారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానాచార్యులు రజని, ఇతర ఆచార్య బృందము తోటి విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు. పాఠశాలకు పేరు తెచ్చినందుకు విద్యార్థులను మెచ్చుకున్నారు

## కుటుంబాల్ని ఆదుకొని నష్టపరిహారం అందజేస్తాం

**– పెంబి మండలం పిడుగుపాటికి మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**





**ఖానాపూర్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** ఇటీవల పెరుగుపాటు పడి మృతి చెందిన కుటుంబాల్ని ఆదుకొని నష్టపరిహాన్ని చెల్లిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు. పెంబి మండలం గుమ్మనా ఎంగ్లా పూర్‌లో ఇటీవల పిడుగు పడి ఎల్లయ్య – లక్ష్మి దంపతులు మృతిచెందారు. సంఘటన స్థలానికి వెంటనే ఎస్ ఐ ని పంపి ఫోన్లో మాట్లాడి ప్రమాద వివరాలు అడిగితెల్సుకొన్నారు. బాధిత కుటుంబాలను అన్నీ విదంగా ఆదు కోవాలని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రకృతి విపత్తు (డీశస్టర్ )మరణించిన వ్యక్తికీ 6లక్షలు మంజూరు చేస్తామన్నారు. అలాగే పిల్లలను అన్నీ విధంగా ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు, పిల్లలకు గురుకులం ఇద్దరికీ సీటు ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే నాగపూర్ లో బాధితుల ఇంటికి వెళ్లి 10 వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే గుమ్మనా ఎంగ్లాపూర్ బాధితుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఖానా పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్ పెంబి మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దసరాకు ముందే కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం శంకుస్థాపన

– రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి – మంత్రిని సన్మానించిన భూ నిర్వాసితులు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 20 లక్షలు ఇస్తానన్న నష్టపరిహారానికి కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులు సమ్మతించడంతో దసరాకు ముందే మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 14 నుంచి 20 లక్షలకు నష్టపరిహారం పెంచి రైతులకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మధ్యాహ్నం మంత్రి వాకిటి శ్రీహరి క్యాంపు కార్యాలయంలో మఖ్తల్ మండలంలోని కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులతో మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని తీసుకున్న విషయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రైతులకు వివరించగా అట్టి నిర్ణయానికి భూములు కోల్పోతున్న ంరైతులు ఏకీభవిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం భూ నిర్వాసితులు సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి వాకిటి శ్రీహరికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరికు పూల మొక్కలు, పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ఇచ్చే నష్టపరిచారానికి ఒప్పుకొని రైతులు సంతోషంగా భూములను ఇవ్వడానికి ముందుకు రావడం అనేది సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గత పాలకులు 69 జీవోని చూపించి కాలం వెళ్లబుచ్చుతూ నారాయణపేట జిల్లా రైతాంగాన్ని ప్రజలను మోసం చేశారని ఉమ్మడి జిల్లా వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సాగునీటికి తాగు నీటికి జిల్లా వాసులు పడుతున్న కష్టాలను ఈ ప్రాంత కరువు పరిస్థితిని గమనించి జీవో 14 నెంబర్ జారిచేసి 4వేల 3 వంద 50 కోట్లతో నిధులను మంజూరు చేసి లక్ష 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేసేందుకు ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఈ ప్రాంత రైతుల ముఖాల్లో ఆనందం చూసేందుకు రైతులు ఇబ్బందులు పడకుండా ఎకరాకు 20 లక్షల రూపాయలు ఇచ్చేందుకు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మంత్రి అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని వ్యతిరేకిస్తున్న కొందరు అడ్డంకులు సృష్టించిన రైతులను రెచ్చగొట్టే రాజకీయాలు చేసిన వాటికి అన్నిటికీ పులిస్టాప్ పెట్టి రైతులు సంతోషపడే నష్టపరిహారం ఇవ్వడంతో కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు భూములను ఇవ్వడానికి ముందుకు రావడం ప్రజాస్వామ్య దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఎక్కడ జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను రైతులను అర్థం చేసుకున్న రేవంత్ రెడ్డి రైతులను సంతోషకరమైన ఎకరానికి 20 లక్షలు నష్టపరిహారం ఇస్తామని అనడం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే సాధ్యమని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఇట్టి సమావేశంలో భూ నిర్వాసితులు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ కుటుంబాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. వెంకటేష్ మాతృమూర్తి అలివేలమ్మ ఆకస్మిక మృతి పట్ల ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ వెంకటేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, రఘువర్మ రాంపండు రామకృష్ణారెడ్డి బుచ్చన్న శ్రీనివాస్ రెడ్డి చంద్రమౌళి చంద్రశేఖర్ రెడ్డి రాఘవేంద్ర బాలరాజ్ నరసింహ బన్నీతదితరులు పాల్గొన్నారు.

## హరికథ సినిమా పోస్టర్‌ను రిలీజ్ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

– హరికథ సినిమా విడుదల తేదీని మంత్రి అనౌన్స్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఈ ప్రాంతం వారు సినిమా రంగంలో ఇంత ఎత్తుకు ఎదిగి ఈరోజు నా చేతిలో మీదుగా హరికథ మూవీ రిలీజ్ పోస్టర్ ను నా చేతిలో మీదుగా విడుదల చేయించడం గర్వంగా ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మంత్రి నివాసంలో హరికథ చిత్ర యూనిట్ సభ్యుల ఆధ్వర్యంలో కిరణ్,రంజిత్, సజ్జన్,అఖిల్ రామ్,లావణ్య రెడ్డి, కీర్తి ప్రధాన పాత్రలలో తెరకెక్కుతున్న చిత్రం 'హరికథ'. ఐరావత సినీ కలర్స్ బ్యానర్ పై రంజిత్ కుమార్ గౌడ్,వివేకా నంద, రఘు,కవిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించగా అశోక్ కడ్లూరి,రాంపురం వెంకటేశ్వర్ రెడ్డి సమర్పణలో అనుదీప్ రెడ్డి దర్శకత్వం వహించిన లవ్ %డ% ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కనున్న హరికథ సినిమా థియేట్రికల్ రిలీజ్ పోస్టర్ ను రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విడుదల చేశారు. అనంతరం నవంబర్ 7న హరికథ సినిమా విడుదల తేదీని మంత్రి అనౌన్స్ చేస్తూ చిత్ర యూనిట్ కు అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తులు సినిమా రంగంలో ఒక స్థానాన్ని సంపాదించుకొని పెద్ద ఎత్తుకు ఎదిగి ఈరోజు నా అపాయింట్మెంట్ తీసుకుని పోస్టర్ రిలీజ్ చేయడం ఒక ఎత్తు అయితే నేను వారి అపాయింట్మెంట్ తీసుకునే రోజుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఒక కళాకారుడు కళా నైపుణ్యం ద్వారా ఒక చక్కటి మెసేజ్ అందించే చిత్రాలను మనం ఎన్నో చూస్తూ ఉంటాం అలాంటి చిత్రాలలో ఒకటి హరికథ చిత్రం అన్నారు. నవంబర్ 7న విడుదల కానున్న ఈ హరికథ చిత్రం పెద్ద ఎత్తున ఆడాలని భవిష్యత్తులో మన ప్రాంతం వాళ్లు కూడా సినిమా రంగంలో మేమేమి తీసిపోమనేవిధంగా ఎదగాలని కోరుకుంటున్నానని మంత్రి వాకిడి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అనుదీప్ రెడ్డి మాట్లాడుతూ హరికథ సినిమా వినూత్నమైన సినిమా అన్ని వర్గాలకు నచ్చే కుటుంబ, ప్రేమ కథా చిత్రం ఎక్కడా రాజీ పడకుండా అందరికీ నచ్చేలా తీర్చిదిద్దిన సినిమా ఇది అని చెప్పడం జరిగింది. చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ దర్శకుడు చెప్పిన కథ చాలా బాగా నచ్చింది,సినిమా కూడా బాగా వచ్చింది.నవంబర్ 7 న విడుదల అవ్వబోతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పకుండా చూడాలని కోరుతూ మా సినిమా థియేట్రికల్ రిలీజ్ పోస్టర్ ని విడుదల విడుదల చేసేందుకు గాను హరికథ మూవీ యూనిట్ సభ్యులు రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో "కిరణ్, రంజిత్, సజ్జన్, అఖిల్ రామ్, లావణ్య రెడ్డి, కీర్తి, మాన్యం భాస్కర్, పద్మ నిమ్మగోటి, కృష్ణ పెనుమర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

– ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
– 130 మంది జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు







**కల్వకుర్తి, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి ) :** జర్నలిస్టుల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి, వెల్దండ, చారగొండ, మండలాలకు చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వన్ మేడి హబ్ సహకారంతో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతమైంది అన్నారు. ఈ క్యాంప్ లో మూడు మండలాలకు చెందిన 130 మంది మీడియా మిత్రులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్ష, క్రియాటినిన్, బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, %ఎపా1ఛ% వంటి డయాగ్నొస్టిక్ టెస్టులు ఉచితంగా చేశారు. అలాగే ఆరోగ్య సమస్యలపై నిపుణుల సలహాలు, సూచనలు, ఆర్గానిక్ హెల్త్ కిట్స్ జర్నలిస్టులకు అందచేశారు. ఈ సందర్భంగా ఐక్యత పౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడంలో జర్నలిస్టులు పాత్ర కీలకం అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియజేయడం పై ఉన్న శ్రద్ధ జర్నలిస్టులకు వారి ఆరోగ్యంపై లేదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు ప్రతినిత్యం పనిచేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టుల ఆరోగ్యం వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేశాం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.జర్నలిస్టులు మాట్లాడుతూ మా వృత్తి కారణంగా మేము తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేము. మా కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండదన్నారు. కానీ జర్నలిస్టులు వారి కుటుంబాల ఆరోగ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఐక్యత పౌండేషన్ వన్ మేడి హబ్ సహకారంతో ఈ అవకాశం కల్పించాడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్యాంప్‌లో వివిధ మండలాల జర్నలిస్టులు, వన్ మేడి హబ్ సభ్యులు సంతోష్, సాయి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, రఘు,యాదయ్య, రమేష్ నాయక్, కొండల్, యాదవ్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పూర్వ విద్యార్థుల-ఆత్మీయ సమ్మేళనం

- 40 ఏళ్ల అపూర్వ కలయిక
- విడదీయరాని స్నేహబంధం
- గురువులకు ఘన సన్మానం
- 1983-1985 ఇంటర్ బ్యాచ్





**నారాయణపేట నియోజక వర్గం ప్రతినిధి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల 1983-85 బ్యాచ్ ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నారాయణపేట పట్టణం లోని శిలా గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల అనంతరం కలసిన చిన్ననాటి మిత్రులచే ఆప్యాయంగా పలకరింపులు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని, యోగక్షేమాలను తెలుసుకొని సంబరపడ్డారు. అప్పుడు చదువు చెప్పిన గురువులు పోలప్ప, విట్టల్ రావు ఆర్య, విట్టల్ రావు నామాజీ, దౌలత్ తదితరులకు ఘనంగా సన్మానించి ఆశీస్సులను పొందారు. సుమారు 102 మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలిసి ఫోటోలు దిగి ఆనందపడ్డారు. చిన్నారులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థులు ఉదయ్ కుమార్, మాణిక్ ప్రభు, శ్యాంసుందర్ గౌడ్, సరాఫ్ నాగరాజ్, పగడాకుల శ్రీనివాస్ , ఆర్కంచి రవి, నారాయణమ్మ, ఉమాదేవి, లక్ష్మి, పద్మావతి, విఠోబా, మురళి, శివశంకర్, రోసినప్ప తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డినీ కలిసిన కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు



**కల్వకుర్తి,సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి, రాష్ట్ర నూతన కోర్టు బిల్డింగ్ కమిటీ మెంబర్ విజయసేనారెడ్డిని ఆదివారం కల్వకుర్తి కోర్టు బార్ సోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు కల్వకుర్తి కోర్టు నూతన భవన నిర్మాణ ఏర్పాటు కోసం వినతి పత్రం అందజేశారు, అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి కోర్టు పరిధిలో ఐదు ఎకరాల పైన స్థలం ఉందని, కావున కల్వకుర్తి కోర్టుకు నూతన భవనం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని జస్టిస్ విజయసేనారెడ్డికి వివరించారు. కోర్టుకు పాత భవనం ఉన్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నూతన భవన నిర్మాణం కోసం తమ వంతుగా కృషి చేయాలని విన్నవించారు. స్పందించిన జస్టిస్ విజయ సేనారెడ్డి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటానని కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. జస్టిస్ విజయ సేన రెడ్డిని కలిసిన వారిలో సీనియర్ న్యాయవాదులు వి. వెంకటరెడ్డి , భాస్కర్ రెడ్డి, బార్ ప్రధాన కార్యదర్శి ఎస్. మల్లేష్, న్యాయవాది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూ జే రాష్ట్ర కౌన్సిల్ నెంబర్‌కు ఘన సన్మానం

– జర్నలిస్టులకు మిత్రులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా
– టియుడబ్ల్యూ జేఐజేయు సభ్యులకు కోసం నిరంతరం పోరాడుతా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్



**పెబ్బేరు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** పెబ్బేరు ఉమ్మడి మండలాలలో 37 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న ఎన్. శ్రీనివాసులు, 1988 సంవత్సరంలో తన పాత్రికేయ వృత్తి ఎంచుకొని,ఉదయించే సూర్యుడిలా "ఉదయం" పేపర్ లో కలమే ఆయుధంగా ప్రయాణం మొదలు పెట్టి.ఆంధ్ర "ప్రభ" లో ప్రబోధించే పాత్రికేయుడిగా కాంతిని వెలిగించి.వాస్తవాలను వ్రాసే వార్త శీనన్న"గా విరాజిల్లి..రాష్ట్ర ఆత్మగౌరవ పత్రిక లో అందరిని ఆప్యాయంగా పలకరించే నమస్తే శీనన్నగా నడుస్తూ...శ్వాస ఉన్నంతవరకు 'కలం' వదిలిపెట్టని విక్రమార్కుడిలా.నాడు వార్తాశీనన్నగా... నేడు నమస్తేశీనన్నగా..యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ఉంటూ...అందరి మనోభావాలను గౌరవిస్తూ... ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా..మా వెన్నంటూ ఉంటూ– పాత్రికేయ విలువలను కాపాడుతూ...సలహాలు సూచనలు ఇస్తూ కలంతో ప్రజలు గళం విప్పేలా కథనాలు ఎన్నో రాస్తూ పాత్రికేయ వృత్తికే... జీవితం అంకితం చేసిన మా 37 సంవత్సరాల సీనియర్ పాత్రికేయులు "వార్తా-శీనన్న"కు టియుడబ్ల్యూజె ఐజేయు కు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా పెబ్బేర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన సభకు టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందున నారాయణదాస్. శ్రీనివాసులు కు రాష్ట్ర కమిటీ,జిల్లా అధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, సీనియర్ పాత్రికేయులు బాలస్వామి, ప్రశాంత్, జిల్లా కోశాధికారి మన్యం, నియోజకవర్గ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పి.బాలారాజు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్,ప్రధాన కార్యదర్శి పరశురాం, ఉపాధ్యక్షులు పూజారి గోపి,ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా మెమొంట్ తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని, జర్నలిస్టుల సమస్యలకు ముందుండి పోరాడుతానని, దేశంలోనే పెద్ద యూనియన్ లో (%ఖఔజీ– ×జీఖ%) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్, శ్రీరంగాపూర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలకై స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

- ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు
: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వీటి ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ కీలక అంశాలు, కార్యకలాపాలు (ఏఏఎం లు) ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు) పిహెచ్సి లు, సిహెచ్సి లు, జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలలు ప్రైవేట్ రంగ ఆసుపత్రులు/క్లినిక్ల లో మహిళల కోసం ఆరోగ్య శిబిరాల ఏర్పాటు.

**అందించే సేవలు స్క్రీనింగ్ :** అధిక రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, టిబి, నోటి/రొమ్ము/గర్భాశయ క్యాన్సర్ - సికిల్ సెల్ మరియు తలసేమియా స్క్రీనింగ్ (ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో)

**స్పెషలిస్ట్ సేవలు :** గైనే, కన్ను, ఈఎన్ టి, చర్మం, మానసిక ఆరోగ్యం, దంతవైద్యం

**తల్లి మరియు పిల్లల సంరక్షణ :** ఏఎన్సి తనిఖీలు, పిల్లలకు రోగనిరోధకత, ఎంసిపి కార్డుల పంపిణీ, అవగాహన, ప్రవర్తన మార్పు సెషన్లు, - ఋతు పరిశుభ్రత - కౌమారదశ & తల్లి పోషణ - వంట నూనె వినియోగం తగ్గింపు (10 శాతం) - వెల్నెస్, న్యూట్రిషన్ కౌన్సెలింగ్ - కమ్యూనిటీ స్థాయిలో ఐఈసి/బిసిసి కార్యకలాపాలు

**నిక్షయ్ మిత్ర నమోదు డ్రైవ్ :** - టిబి రోగులను దత్తత తీసుకోవడాన్ని ప్రోత్సహించడం - "నిక్షయ్ మిత్రాస్"లో నమోదు కోసం నా భారత్ వాలంటీర్లను సమీకరించడం

**మెగా రక్తదాన కార్యక్రమం :** - ఎన్వివిబిడిల్ : 1 అక్టోబర్ రక్తదానం - లక్ష్యం: దేశవ్యాప్తంగా 1 లక్ష యూనిట్ల రక్తం సేకరణ ప్రైవేట్ రంగం భాగస్వామ్యం ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్లు, ల్యాబ్లను భాగస్వామ్యం పోషన్ మాహ్తో కన్వర్జెన్స్ - మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని అంగన్వాడీలలో డబ్ల్యుసిడి నేతృత్వంలోని పోషకాహార ప్రయత్నాలతో సమకాలీకరించడం తల్లులు, పిల్లలు, యుక్తవయస్కుల పోషకాహారాన్ని సంయుక్తంగా పరిష్కరించడం స్వస్త్ నారిలో భాగంగా, సశక్త్ పరివార్ అభియాన్ శిబిరాలు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రధాన ఆరోగ్య కేంద్రాలలో మహిళలు, పిల్లల నిర్దిష్ట అవసరాలపై దృష్టి సారించి, అన్ని అంగన్వాడీలలో పోషణ్ మాహ్ వేడుకలతో పాటు ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తాయని కలెక్టర్ తెలిపారు.

## రేవంత్ పాలనా వైఫల్యం కారణంగానే యూరియా పై రైతులకు ఇబ్బందులు

- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్



**రాయపర్తి సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** తెలంగాణలో ఎరువుల సరఫరా విషయంలో కేంద్రం ఎలాంటి వివక్ష లేకుండా సరఫరా చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు అని బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ పత్రికా ప్రకటన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అవసరానికి మించి యూరియా సరఫరా చేస్తుంటే రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే యూరియా సరఫరా విషయంలో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ చేతకాని తనం వల్ల కేంద్రం నుండి వచ్చిన యూరియా నిల్వలు సరియైన విధంగా పంపిణీ చేయకపోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడింది అని,రైతులకు అందాల్సిన యూరియా ను అధికారం అండతో కాంగ్రెస్ నేతలు రాత్రికి రాత్రే లారీలకు లారీలు బ్లాక్ మార్కెట్కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అని తెలిపారు.నియోజక వర్గంలో రోజుల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్లో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కనీసం స్పందించ పోవడం బాధాకరం అని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసమర్థ వల్లే నియోజకవర్గ రైతులు యూరియా అందక పంటలు నష్ట పోయే దుస్థితి నెలకొంది కేంద్ర ప్రభుత్వంపై అసత్యప్రచారాలు మానుకోవాలని కేంద్ర నిధులతో పబ్బం గడుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు ఈ ప్రభుత్వం పేదలకు ఇస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ వాటాన్ని ప్రజలకు తెలియజేయకుండా అబద్ధాలు ఆడుతుందని స్థానిక రాయపర్తి మండల కేంద్రంలో నిర్మిస్తున్నటువంటి నూతన గోదాం కేంద్ర ప్రభుత్వం సహకారంతోటే నిర్మిస్తుంది అది ఏది కూడా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేస్తున్నామని ఎక్కడ చెప్పకుండా అసత్య ప్రచారాలు చేస్తున్నారు స్థానిక కాంగ్రెస్ నేతలు బీజేపీ పార్టీ పై నెపం వేస్తూ అబద్ధాలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు అని , కాంగ్రెస్ పార్టీ కి రైతుల ఉసురు తాకి రేవంత్ సర్కార్ కుప్ప కూలి పోవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.ప్రధాని నరేంద్ర మోడీ గారు రైతు పక్ష పాతి అని,రైతుల సంక్షేమం కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు అని తెలిపారు.

## %శ్రీ.కష్ట్ర% మండల ప్రధానకార్యదర్శిగా బొల్లబోయిన రాజేందర్ యాదవ్

**సంగెం, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన బొల్లబోయిన రాజేందర్ను ఎన్హెచ్ఆర్సి మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బొల్లబోయిన రాజేందర్ మాట్లాడుతూ...నా నియమకానికి సహకరించిన చిరుమని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉచ్చల శ్రీకాంత్,వీసంపెల్లి నరేష్,నెహ్రూ నాయక్,గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమండ్ల శ్రీనివాస్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేష్, పరకాల మండల అధ్యక్షులు రత్న ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన రాజు,సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు





**హసన్ పర్తి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన పాటి ఆరిఫ్ గౌడ్ తండ్రి పాటి మొగిలి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం అదే గ్రామానికి చెందిన గనబోయిన ఎల్లయ్య ఇటీవల పాముకాటు గురై మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనతరం జయగిరి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్ గౌడ్ తల్లి ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు రేణుకుంట్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ పల్లె దయాకర్ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్, రామంచ ప్రభాకర్, మండల, గ్రామ స్థాయి నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మేడిపల్లి మదన్ గౌడ్, బండ రత్నాకర్ రెడ్డి, పేసరు శ్రీనివాస్ రెడ్డి, వట్టి శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు రమేష్, గొర్రె కిరణ్, కేతపాక భగత్, రామంచ ఐలయ్య, అశోక్, సౌరం చరణ్, క్రాంతి, గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు





**హన్మకొండ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జీవిత తత్త్వాలు, ఆచరణాత్మక మార్గదర్శనం ప్రస్తుత తరం యువతకు చేరవేయాలనే ఉద్దేశంతో నిర్వహించబడుతున్న "లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫెడరేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే నాగరాజు అక్టోబర్ 10 నుండి 13 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు,స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ "మహాత్ముడు చూపిన శాంతి, అహింస, స్వదేశీ మార్గాలు ఈ రోజుల్లో సమాజానికి అత్యంత అవసరం. యువతకు గాంధీ సిద్ధాంతాలను చేరవేయడానికి ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి.

- మహాత్ముడు చూపిన శాంతి, అహింస, మార్గాలు సమాజానికి అత్యంత అవసరం
- గాంధీ గ్లోబల్ ఫెడరేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే నాగరాజును ముఖ్య అతిథిగా ఆహ్వానం

లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన ఒక సాంస్కృతిక విప్లవం. గాంధీ బాటలో నడిచి శాంతి, అహింసతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో

## ఇంటింటికి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ప్రచారం





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పూర్వపు భీమదేవరపల్లి మండలం కట్కూరు గ్రామంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ గ్రంథాలను ఇంటింటికి పరిచయం చేసి పంపిణీ చేయడం జరిగింది.

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో భగవద్గీత గ్రంథాల ప్రచార కార్యక్రమం లో గ్రామంలోని భక్తులకు దైవ గ్రంథాలను చూపిస్తూ గ్రంథాలను కొనుక్కొని అందులో ఉన్న జ్ఞానాన్ని తెలుసుకోవాలని తెలియజేస్తూ శ్రీకృష్ణ భగవానుడికి పల్లకి ఊరేగింపు కార్యక్రమాన్ని చేయాలి అనే సందేశాన్ని అందించారు. దేవుడు అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనే భగవంతుడు. అలాంటి దైవస్వరూపుడు శ్రీకృష్ణుడు.

ఆయననే పరమాత్మగా, దైవంగా అందరూ గుర్తించాలి. ప్రతి ఒక్కరూ దైవ జ్ఞానం తెలుసుకొని ఆచరించాలి. అదే మోక్షానికి దారి చూపుతుంఈ ప్రచారం ద్వారా గ్రామ ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మికత, దైవ జ్ఞానం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి,రావుల తిరుపతి చారి,రమేష్ చారి,రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, గోపికృష్ణ, సంతోష్, కుమారస్వామి, జ్యోతి, శ్రీదేవి, సరిత, ఆశ్రిత, రాధిక, చంద్రమ్మ, ప్రియాంక, అద్వితీయ, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి ఎర్రబెల్లి రైతుల పక్షాన ధర్నా చేస్తే

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు భయం ఎందుకు.....?

- బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు
- రాయపర్తి బస్టాండ్ కు రండి ధర్నాలో ఎవరు పాల్గొన్నారో ఆధారాలతో సహా చూపిస్తాం..
- మొన్నటి వరకు దయన్నతో తిరిగిన నాయకులు నేడు మచ్చ లేని దయన్నను విమర్శిస్తుంటే, ప్రజలు నవ్వుకుంటున్నారు..



**రాయపర్తి సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో రైతుల పక్షాన వారికి మద్దతుగా ధర్నాలో పాల్గొనీ ధర్నా చేస్తే........ కాంగ్రెస్ పార్టీ నాయకులకుభయమెందుకు...? అని బిఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు ఎద్దేవా చేశారు.ఆది వారం వరంగల్ జిల్లా రాయపర్తి బీ ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయము లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం లో మండల పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన రైతు ధర్నా కార్యక్రమం లో రైతులు ఎవ్వరు పాల్గొనలేదు అని అన్న నాయకులకు మేము ఆధారాలతో సహా ఇస్తున్నాం ఎలా మాట్లాడిల్లో అ మాటకు కట్టుపడి రాయపర్తి బస్టాండ్ ఆవరణలో ముక్కు నేలకు రాస్తా అన్నారు ఎవరు వస్తారు మీరు వస్తారా, మీ ఎమ్మెల్యే ని పంపిస్తారో చెప్పండి.

ఒక్కసారి మా దయన్న రైతుల పక్షాన ధర్నా చేస్తే ఎందుకు మీ రాష్ట్ర పార్టీ కి భయం......? మొన్నటి వరకు దయన్నతోని ఉన్న నాయకులు ఈ రోజు దయన్న విమర్శిస్తుంటే ప్రజలు చూసి నవ్వుకుంటున్నారు అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మండల పార్టీ నాయకులు చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, లేతకుల రంగా రెడ్డి, పెద్దగోళ్ళ రాజు, చిలువేరు సాయి గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చెడుపాక కుమార్, చందు లక్ష్మన్, మైస వెంకటేశం, ఉబ్బని మధు, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భజన మండలి సభ్యులకు చీరల పంపిణి



**దామెర, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన పద్మావతి భజన మండలి సభ్యులకు కాంగ్రెస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు కచ్చకాయాల అరుణ రవీందర్ దంపతులు చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు కచ్చకాయాల అరుణ రవీందర్ దంపతుల సౌజన్యంతో భజన మండలి సభ్యులకు చీరలు అందించారు. భజన మండలి మహిళా సభ్యులు తిరుపతి, శ్రీశైలం తదితర ఆలయాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భజన మండలి సభ్యులు ఆలయాల్లో సేవలు అందిస్తూ పలువురి ఆధారాభిమానాలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వారి సేవలు గుర్తించి చీరల పంపిణి చేశారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు అరుణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ కే

- రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచి హిందు ముస్లింల పేరుతో బిజెపి రాద్ధాంతం
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శితక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు
- నర్సంపేటలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



**నర్సంపేట, సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఆదివారం నర్సంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిపి అనంతరం జరిగిన సభకు సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి అయిత యాకయ్య అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రమహాసభ ఏర్పడి వీరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లా ఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లిం తగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి ఎస్కె.బాష్ మియా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, నాయకులు మియాపురం గోవర్ధన్, పాలక కవిత,పిట్టల సతీష్ గడ్డం, నాగరాజు,ఇల్లందుల సాంబయ్య, అక్కపెల్లి రమేష్, గుంపల మునీశ్వరుడు,గడ్డం యాకయ్య, దండుగుల అశోక్,వడ్లకొండ యశోద, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో స్వామి వివేకానంద యూత్ తన కమిటీ ఎన్నిక





**రాయపర్తి సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో ఆదివారం వివేకానంద యూత్ నూతన కమిటీను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నార స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులుగా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ముద్రబోయిన శ్రీనివాస్ సమక్షంలో ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రుల అనంతరం స్వామి వివేకానంద యూత్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాత కమిటీకి వీడ్కోలు చెబుతూ కొత్త కమిటీ నీ స్వాగతిస్తూ కమిటీకి సన్మానం చేయడం జరిగింది.వ్యవస్థాపక అధ్యక్షులుగా డా.ముద్రబోయిన శ్రీనివాస్ అధ్యక్షులు చెనబోయిన కుమార్ ఉపాధ్యక్షులు కత్తి సుధాకర్ ప్రధాన కార్యదర్శి కుతాటి కృష్ణమూర్తి కోశాధికారి కత్తి రవిఉత్సవ కమిటి సభ్యులు చెనబోయిన మధు,శ్యామ్,మహేష్ శ్రీనివాస్ మామిండ్ల పరమేష్ సిరికొండ సురేష్ కొత్తపల్లి ఉదయ్ కిరణ్ బెల్లి నాగరాజు,బెల్లి సురేష్ ఈ కార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షులు చెనబోయిన సారయ్య, కత్తి రాజు, చెనబోయిన దిలీప్ యూత్ సభ్యులు రాజు, విజయ్, రాజు, ఉప్పలయ్య,రవి, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మాణం

- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గూర్చి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు
- ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట, సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మరపురాని ఘట్టమని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.ఈరోజు దుగ్గొండి మండలం గిర్నిబావి జిఆర్బి ఫంక్షన్ హాల్లో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటాలకు సమావేశం పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 మొదలుకొని 1951 వరకు కొనసాగిందని, ఈ పోరాటంలో కమ్యూనిస్టులు నిజాం సర్కార్కు మరియు నిజాంకు తొత్తులుగా ఉన్న రజాకార్లకు, దేశ్ ముఖ్, మరియు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో అసెంబ్లీ టైగర్ మద్దికాయాల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చేసిన పోరాటం బావి తరాలకు ఆదర్శనీయమని, నేటి యువత అలాంటి గొప్ప కమ్యూనిస్టుల చరిత్రను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా నిరంకుశ పాలన నుండి సుమారు మూడువేల గ్రామాలు విముక్తిని పొంది కమ్యూనిస్టుల పాలనలోకి వచ్చాయని, అదేవిధంగా నాలుగు వేల 500 మంది అమరులు అయ్యారని, వారి త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు త్యాగాలు చేస్తే, సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి నాయకులు రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా మాట్లాడడం వారి రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమని, సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు వారికి లేదని అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలలో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయడానికి పార్టీ కార్యకర్తలు పోనుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, మండల కార్యదర్శులు సంగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి,గాజుల వెంకటయ్య, డివిజన్ కమిటీ సభ్యులు గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, బుడిమే సురేందర్, బత్తిని కుమారస్వామి, అనుముల రమేష్, సొల్లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు ఎప్పుడు.!

నడిగూడెం ,సెప్టెంబర్ 14 ,ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు, ఇచ్చిన హామీలను వెంటనే అమలు



చేయాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి లేఖ రాశారు. . అక్రిడేషన్, హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సీనియర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించి మాట నిలబెట్టుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ%శీ%, కరోనా సమయంలో నిలిపి వేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని ఆయన కోరారు. లేనియెడల జర్నలిస్టు సంఘాలను ఐక్యం చేసి సమస్యలు, పరిష్కారం అయ్యేంతవరకు పోరాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు,, ఆయనకు హెచ్చరించారు.

## సీతయ్యను పరామర్శించిన మాజీ మంత్రి గుంతకండ్ల, మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న తుంగతుర్తి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



ను మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఆత్మీయుల ఆ"పూర్వ"సమ్మేళనం

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలోని జిబిఆర్ గార్డెన్లో ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1985-86 ఎస్ఎస్సి బ్యాచ్ ఆత్మీయుల ఆపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు తమ



చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ మరుపురాని మదురక్షణాలతో తమను తాము మైమరచి ఉత్సాహంగా గడిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మిత్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు తడక రమేష్, అధ్యక్షుడు తడక విష్ణుదాస్, ఉపాధ్యక్షులు మెరుగు ఎతినందం, పిట్ట ఇందిరా, ప్రధాన కార్యదర్శి మోద్దు సంజీవరెడ్డి, కార్యదర్శులు మేకల చొక్కా రెడ్డి, దోర్నాల శేషగిరి, ఏనుగు అనుజ, కోశాధికారి గుర్రం వెంకటేష్, కన్వీనర్ పెండం పాండురంగం, కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, శ్రీనివాస్, ఆకుల రామచంద్రం, గుత్తికొండ మురళి, రాపోలు భాస్కర్, పాలదీ యాదగిరి, వరాల యాదిరెడ్డి, మల్లారెడ్డి, వారాల నరేందర్ రెడ్డి జంగారెడ్డి, సభ్యులు అంకం యాదగిరి, కర్నాటి బాలరాజు, కొయ్యడ నరసింహ, రెపక జగన్ గుప్త తదితరులు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణంలోని మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు ఆదివారం ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డులోని




మున్నూరు కాపు భవనములో జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షులుగా పోరెడ్డి శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా చిరిగే శ్రీనివాస్, ఏలగల స్వామి, పగడాల రాంబాబు, పంతం కృష్ణ, తోట మల్లయ్య, తోట నారాయణ, ఎలుగల పాపయ్య, ఏలుగల కుమారస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, అధ్యక్షుడిగా ఏలుగల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఏలుగల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎలుగల శివుడు, కందుల యాదగిరి, గాండ్ల రమేష్, జుల శ్రీధర్, కార్యదర్శులుగా ఎలుగల మహేందర్, ఏలగల భూపాల్, పూల మహేందర్, లక్కకుల ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులుగా ఎలుగల బాలరాజ్, సోమిశెట్టి మహేందర్, పోరెడ్డి ప్రసాద్, ఎలుగల శివ, కోశాధికారిగా పత్తి రాములు, సహకోశాధికారిగా ఎలుగల కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శిగా భాశెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులుగా గుడారపు శ్రీనివాస్, తోటరాము, సుంకరి రఘు, పూల హనుమంతు, పగడాల బాలకుమార్, తోట భాస్కర్, ఎలగల నరేందర్, ఎలగల జగన్, మణికొండ బాలరాజ్, అల్లం భుజలింగం, ఎలగల చంద్రమౌళి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఏలుగల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం చేశారు. మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ గారికి సంఘ సభ్యులు ప్రత్యేక సత్కారం చేశారు.సభ్యులు నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధి, ఏకత సాధన కోసం కృషి చేస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## చింతపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ
# పుంజుకునేనా?

- నాయకుల్లో సమన్వయ లోపం ఎందుకు వచ్చింది?
- బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ముందుకా? వెనక్కా?
- నూతన ఎమ్మెల్యే అభ్యర్థి కోసం కార్యకర్తల ఎదురు చూపు?



చింతపల్లి సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు సుధీర్ఘ పోరాటం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతోమంది అమరులయ్యారు. ఎన్నో బలిదానల,పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.దానికి ప్రధానంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం వహిస్తూ ఎన్నో పోరాటాలు చేస్తూ ప్రజలను మమేకం చేసి ఉద్యమాలను ముందుండి నడిపించారు. కొన్ని దశాబ్దాల తర్వాత ప్రజల ఆకాంక్ష మేరకు ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం వల్లన ఆంధ్ర ప్రాంత ప్రజలకు తమ పార్టీ వ్యతిరేకం అవుతుందనీ తెలిసి కూడ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన కోసం ముందడుగు వేసింది.అయితే తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు దాని ఘనత మొత్తం నాటి పోరాట పార్టీ అయినా తెరాసకు పోతుందని,ఇది కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే నిర్ణయం అని తెలిసి కూడ ముఖ్యంగా



నాటి ఆదినాయకురాలు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల నిర్ణయం తీసుకుంది.ఆ ప్రకటనతో తెలంగాణ ప్రజలు సంబరాలు చేసుకున్నారు.ప్రకటన అనంతరం తెలంగాణ రాష్ట్రం జూన్ 02.,2014 నాడు నూతన రాష్ట్రంగా అవతరించింది.దీంతో తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంబరాలు చేసుకున్నారు.నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా 2014 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.నాటి ఎన్నికల్లో 119 అసెంబ్లీ స్థానాలకు 21 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగ టీడీపీ 15 గెలువగా ఇంటి పార్టీ తెరాస 63స్థానాలు గెలుచుకొని ఆదిపత్య శక్తిగా అవతరించింది.దీంతో తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ప్రమాణస్వీకారం చేశాడు.తెరాస తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని పార్టీగా ఎదిగింది.సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజల ఆకర్షితులు కావడంతో 2018 లో సైతం టిఆర్ఆర్ పార్టీకి 88 ఎమ్మెల్యే సీట్లు రాగ వివిధ కూటమి పార్టీలకు 21 సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో ఇంటి పార్టీ అయిన తెరాస రెడోసారి అధికారం దక్కించుకుంది.

పూర్తి సమాచారం రేపటి కథనంలో..

## ఎన్ని అడ్డంకులు వచ్చినా కార్యకర్తలను విడువని మహానేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి

### ఘనంగా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి): జీవితం మొత్తం ప్రజాసేవకై పోరాటం.. 40 ఏళ్ల ప్రజా జీవితంలో ఎన్నో పోరాటాలు..



విజయాలు.. అవమానాలు..అరెస్టులు.. సేవలు..నిర్బంధాలు.. ప్రశంసలు.సన్మానాలు.. సంతోషాలు.. అడ్డంకులు ఎన్ని వచ్చిన నమ్ముకున్న మూడు రంగుల జెండాను కార్యకర్తలను ఎన్నడూ విడవని మహానేత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను తుంగతుర్తి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకోప్పుల నరేష్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు అభిమానులు భారీ కేక్ ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు కార్యకర్తలతో కలిసి కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మహా నాయకుడు దామోదర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్ని ఆటుపోట్లు వచ్చిన కాంగ్రెస్ పార్టీ జెండాను విడవకుండా కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుతూ సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఎవరు ఎన్ని కుట్రలు పండిన ఆయన నాయకత్వంలో రాబోయే రోజుల్లో తుంగతుర్తి పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, సీనియర్ నాయకులు మద్ది కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి,పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్,పెద్ద బోయిన అజయ్,కొండ రాజు, గంగరాజు, నవీన్ చారి, సూదగాని రాజయ్య, కుంచాల ప్రవీణ్ రెడ్డి, తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా కోడిసెల శంకరయ్య ఎన్నిక

### అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి): నేటి యువత అన్నిరంగాల్లో రాణిస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కోడిసెల శంకరయ్య కోరారు. మండలంలోని పిలాయపల్లి గ్రామంలో అంబే





ద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కోడిసెల శంకరయ్య, ఉపాధ్యక్షులు గ్యార శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొమ్మన రమేష్, కార్యవర్గ సభ్యులు కంజర్ల బుచ్చయ్యా, కంజర్ల నరసింహ, బంగారి పర్వతాలు గ్యార శంకరయ్య, సుక్క స్వామి, మీసాల జంగయ్య, పెరమాండ్ల బాలయ్య, తోట్ల పాపయ్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన యాదాద్రి జిల్లా క్రీడాకారులు

ఆలేరు, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి): ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం జరిగిన 35వ సబ్ జూనియర్ బాల-బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి 190 మంది బాల, బాలికలు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య అధ్యక్షతన జరిగిన క్రీడలను ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంది. ప్రభుత్వపరంగా మరియు పట్టణ స్థాయిలో నా వంతు సహకారం అందిస్తాను. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని అన్నారు. ఈ



సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.అనంతరం పాల్గొన్న క్రీడాకారులను పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. ఈ రోజు సెలక్షన్లలో ఎంపికైన జిల్లా క్రీడాకారులు ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గంధ మల్లకుమార్, సహాయ కార్యదర్శి సింగం విజయ్, పి.డి. గడసంతల మధుసూదన్, వెంకటరమణ, మాదాసు జోసెఫ్, మోత్కూరు యాదయ్య, పి.ఈ.టి లు శ్రీలత, పల్లె రమేష్ రెడ్డి, అచ్చిన సురేందర్, మరాటి లింగస్వామి, పూల చంద్రకుమార్, యాట సందీప్, బర్మా మనోహర్, ప్రతాప్, కరుణాకర్, రాకేష్, వెంకటేష్, పరుశరాములు, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పూల సూర్యకుమార్, రాహుల్, మాధవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డు యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా సిలివేరు శేఖర్, నూతన అధ్యక్షులుగా ఐలాపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఇబ్రహీంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మద్ది మధు, కార్యనిర్వహణ అధ్యక్షులుగా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్, సహాయ



కార్యదర్శిగా గూడ సాయికిరణ్, కోశాధికారులుగా సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను, బెల్లం నవీన్, బొడ్డుపల్లి ఉపేందర్, గూడ శ్రీకాంత్, గణేష్, వరప్రసాద్, గౌరవ సలహాదారులుగా బెల్లం క్రాంతి కుమార్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఆవుల మహేష్, ఏరుకొండ వెంకన్న, సిలివేరు వెంకన్న, సాయినోజు శివ యదాసు నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా నూతన అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ యువశక్తి యువజన సంఘం అభివృద్ధికి కోసం ప్రతి సభ్యులందరి సహకారంతో ముందుకు వెళుతూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘానికి మరింత పేరు వచ్చేలా కృషి చేస్తానని, సంఘంలో నూతనంగా సభ్యత్వం పొందాలనుకునే వారు పొందవచ్చని, ఇకనుండి ప్రతి కార్యక్రమాన్ని పదో వార్డు, మున్సిపాలిటీ ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిలు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం,నిబద్ధత,త్యాగనిరతి ప్రజలందరికీ స్ఫూర్తినిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ లోని అమరుల స్తూపానికి నివాళులర్పించారు. నైజాం నవాబుల నిరంకుశ పాలన, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దేశ చరిత్రలోనే గొప్ప పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు.1946 నుండి 1951 వరకు సాయుధ పోరాటంలో



ఎందరో కమ్యూనిస్టులు అమరులయ్యారు అన్నారు.వారి ప్రాణాల త్యాగాలతోనే నేడు ప్రజలు స్వేచ్ఛ సమానత్వాన్ని అనుభవిస్తున్నారు. వారిని స్మరించుకోవడం నివాళులర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను,దేవరం మల్లేశ్వరి,కొప్పోజు సూర్యనారాయణ, కందుల వెంకటేశ్వర్లు,సోమగాని కృష్ణ,దొంతగాని సత్యనారాయణ,యల్లావుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న,చేన్నగాని సైదులు, యల్లావుల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# చీప్ ట్రిక్‌లతో ప్రజలను తప్పుదోవ పట్టించకండి



మోర్తాడ్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డి యూరియా సరాఫరా విషయంలో అవగాహన కోల్పోయి మాట్లాడుతున్నారని, చీప్ ట్రిక్కులు ప్లే చేసుకుంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశాంత్ రెడ్డి ఆరోపణలపై ఘాటుగా విమర్శించారు. యూరియా విషయంలో రైతులెవరు ఆందోళన చెందవద్దని కావలసినంత యూరియా అందుబాటులోకి వస్తుందని, యూరియా విషయంలో ప్రభుత్వాన్ని కావాలనే బదునం చేస్తున్నారని, మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డికి జిల్లాలో ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు ఎంత సరాఫరాయిందో కూడా కనీస అవగాహన లేదు అని అన్నారు. 2022-23 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాకు 27,782 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగింది. 2023-2024 సంవత్సర కాలంలో నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగింది. 2024-2025 సంవత్సరకాలంలో ఇప్పటివరకు 42,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందన్నారు. అదే బాల్కొండ నియోజకవర్గంలో 2022-23 సంవత్సరకాలంలో 7181 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని అలాగే 2023-24 సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9861 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని అన్నారు. 2024-2025 సంవత్సర కాలంలో 11247 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటివరకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి బాధ్యతాయుతమైన పదవులలో ఉన్నవారు ప్రజలను అయోమయానికి గురి చేయకుండా ఉంటే మంచిది అని ఆయన అన్నారు. స్వయంగా ప్రధాన మంత్రియే యూరియా లోటు ఉంటుందని యూరియాని మోతాదులో వాడుకోవాలని సీజన్ ప్రారంభంలోనే చెప్పారని బిజెపి నాయకులు కూడా కేంద్ర ప్రభుత్వమే యూరియాని సరఫరా చేస్తుందని కొన్ని అనివార్య కారణాలవల్ల యూరియా లోటు ఏర్పడిందని చెబుతున్నారని అన్నారు. అయితే కొందరు పెద్ద రైతులు ఎక్కువగా యూరియా కొని దాచి పెట్టుకోవడం వల్ల చిన్న రైతులకు యూరియా సరఫరా కాక ఇబ్బంది జరుగుతుందని, యూరియాని స్టోర్ చేసుకోకుండా అవసరమైన వారికి అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేసారు. గత ముఖ్యమంత్రి రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని మోసపూరిత హామీలు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం మాటలు కాకుండా చేతల్లో చూపిస్తుందని, రైతులకు కేవలం 20 నెలల్లో 60 వేల కోట్ల ప్రతిఫలాలను అందించిందని తెలిపారు.తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల లోపు రుణాలను ఏక మొత్తంలో మాఫీ చేసి రైతులను ఆదుకున్నదని అన్నారు. అంతే కాకుండా 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిందని నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మిస్తుందని తెలిపారు. పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నామని ఇంకా అవసరమైన వారికి అందిస్తామని తెలిపారు. ఇంత అభివృద్ధి జరుగుతుంటే జీర్ణించుకోలేని ప్రశాంత్ రెడ్డికి కడుపు మండుతున్నట్లు ఉన్నదని అన్నారు. ఎనిమిది నెలలుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా అధికారులకు తెలుపకుండా ప్రోటోకాల్ ని అడ్డుపెట్టుకొని చెక్కులు పంచడం లేదని ఒకసారి చెక్కులు వాపస్ కూడ వెళ్లాయని గుర్తు చేశారు. పదేళ్లు నియోజకవర్గాన్ని పట్టించుకోని ప్రశాంత్ రెడ్డి ఎన్నికలకు ముందు బడ్జెట్ లేని సాంక్షన్లు ఇప్పించి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కొంతమంది ఈయన మోసాన్ని గ్రహించిన వారు తెలివిగా తప్పుకున్నారని కానీ చిన్న చిన్న కుల సంఘాల వారు కుల భవనాలు నిర్మించుకొని ఫండ్ లేని ప్రోసిడింగ్ లు తీసుకొని మోసపోయామని గ్రహించారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వంతో మాట్లాడి వారి బిల్లును ఇప్పించే ప్రయత్నం చేస్తున్నానని వారందరినీ కాపాడుకుంటామని ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## విలువలే ఆస్తిగా బ్రతికిన వ్యక్తి ముత్యాల మనోహర్ రెడ్డి

– బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్





మోర్తాడ్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) సమాజమే తన కుటుంబంగా బ్రతికి మంచి మాటలు మాట్లాడుతూ పదిమందికి మంచి చెబుతూ అందరికీ ఆదర్శంగా నిలిచిన వ్యక్తి మనోహర్ రెడ్డిని ఆయన విలువలే ఆస్థిగా బ్రతికారని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు ఆదివారం మండలంలోని పాలెం గ్రామంలో ముత్యాల మనోహర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పసుపు అంటే మొదటిగా గుర్తొచ్చే పేరు ముత్యాల మనోహర్ రెడ్డి అని పసుపు బోర్డు సాధనే లక్ష్యంగా తన జీవితకాలం తపస్సును చేసిన వ్యక్తి ఆయన మన మధ్య లేక సంవత్సర కాలం గడిచిపోయిందని ఆయన అన్నారు మనోహర్ రెడ్డి జీవితము నుండి ఈ కాలం యువత ఎన్నో పాఠాలను నేర్చుకోవాలని ఆయన కోరారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా పాలెం గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలెం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోతులు బాబోయ్ కోతులు

- గుంపులు గుంపులుగా స్వైరా విహారం
- బయట వెళ్లలేమంటున్నా గ్రామస్తులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు





నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 14 (ప్రజా జ్యోతి) కోతులు బాబోయ్ కోతులు అంటున్న కూడా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, అధికారల తీరుపై గ్రామస్తులు అగ్రహ వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గత కొద్ది నెలల క్రితం విచ్చలవిడిగా కోతుల గుంపుగా గ్రామంలోకి వచ్చి చేరాయి. ఎటు చూసినా గ్రామంలో కోతులు దర్శనమిస్తుంటాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి. సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో కోతుల జనసంఖ్య విస్తారంగా పెరుగుతున్నాయి. మండల కేంద్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో కూడా నిత్యం కోతులు కరిచిన వారు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. కోతుల భయానికి మెట్ల పై నుండి స్లాబు పై నుండి దూకి కాళ్లు చేతులు విరగట్టుకొని మంచాన బారిన పడుతున్నారు. వ్యాపారస్తులను వ్యాపారం చేసుకోకుండా ముప్పు తిప్పల పెడుతున్నాయి. తలుపుపెట్టి గడియ మరిచినచో అంతే సంగతి. ఇల్లంతా చిందర బంధం చేస్తూ ఇంట్లో ఉన్న వారిపై దాడి చేస్తున్నాయంటే ఎంత రెచ్చిపోతున్నాయో ఇట్టే అర్థమవుతుంది. పిల్లలను స్కూలుకు పంపడానికి తల్లిదండ్రులు జంకుతున్నారు. గత కొద్ది సంవత్సరాల క్రితం బయట పప్పు దినుసులు పెసర, బబ్బెర, చిక్కుడు, సెనగలు బయట ఆరబెట్టేవారు. ఇప్పుడు నిత్యవసర వస్తువులు బయట ఎక్కడ కనబడవు ఇంటిలోనే ఆరబెట్టుకుంటే తలుపు గడియ పెట్టి ఆరబెట్టే పరిస్థితి వచ్చింది. దీనిని బట్టి కోతుల బెడద ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. గత నెల నుండి ఇప్పటివరకు కురుస్తున్న భారీ వర్షాలకు పెంకుటిన్ లలో నీటి ధారలు కారుతున్నాయి. ఇండ్లపై ఎక్కి పెంకులు తీసేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కోతులకు రాత్రిపూట కండ్లు కనబడని కొందరు అంటుండేవారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా వెలుగుపూట ఏ విధంగా తిరుగుతాయో రాత్రిపూట అదే విధంగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గ్రామంలో కోతులు కరిచిన వారి సంఖ్య ఎక్కువవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లేదా గ్రామ అభివృద్ధి కమిటీ సకాలంలో స్పందించి కోతుల ఆగడాలపై తక్షణ పరిష్కారాలు చేయాలని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.

## స్పోర్ట్స్ దుస్తులు వితరణ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





నిజామాబాదు రూరల్: సెప్టెంబర్, 14 (ప్రజా జ్యోతి) స్పోర్ట్స్ దుస్తులు వితరణ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి. ఆదివారం జిల్లా కేంద్రం బైపాస్ రోడ్‌లో గల ఎమ్మెల్యే క్యాంపస్కార్యాలయంలో సిరికొండ మండలంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు జిల్లా యూత్ నాయకులు ఉమ్మాజి నరేష్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పోర్ట్స్ దుస్తులను విద్యార్థులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాస్మోటిక్ చార్జీలు పెంచామని అన్నారు. నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన ఆహారం పెడుతున్నామని, ముఖ్యంగా శారీరక దృఢత్వం ఉండడానికి స్పోర్ట్స్, గేమ్స్‌లో ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రస్థాయి, నేషనల్ స్థాయిలో ఆటలు ఆడి రాష్ట్రానికి, జిల్లాకు, గిరిజన పాఠశాలకు, నిజామాబాద్ రూరల్ నియోజవర్గానికి మంచి పేరు తేవాలని అన్నారు. సిరికొండ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వివిధ స్పోర్ట్స్ గేమ్స్ లో రాష్ట్ర స్థాయి వరకు వెళ్లారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గోపి, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు భోజరాం, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, ఉపాధ్యాయులు సంజీవ్, ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, రాజేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రుప్ల తండా వాసులు





నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 14 (ప్రజా జ్యోతి) ధర్పల్లి మండలంలో గత నెలలో 28వ తారీకు ముత్యాల చెరువు కట్ట తెగడంతో వరద బీభత్సవంగా రావడంతో బీరప్ప తాండ గ్రామస్తులు ఆ నీటితో నిరాశ్యులైనారు. వరి పంటపై ఇసుకమెట్టలు పెట్టాయి. మండల పరిధిలో ఉన్న బీరప్ప తాండ, కుంటతాండ, నడిమితాండ లలో వరద బీభత్సం గా రావటంతో.. తాండాలలో భారీగా వరద నీళ్లు వచ్చి పంట పొలాలు బోరుబావిలు కొట్టుకపోయి మట్టి తేప్పలుగా మారాయి. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇండ్లు నీటిలో మునిగి ఇండ్లలో ఉన్న వంట సామాగ్రి టీవీలు,బియ్యం, వ్యవసాయానికి తెచ్చుకున్న యూరియా వంటి సామాగ్రి నీటి పాలు కావటంతో.. ప్రాంతవాసులు కన్నీరు మున్నీరయ్యారు. వారి బాధలు తెలుసుకున్న భీంగల్ మండలానికి చెందిన రుప్ల తండ గ్రామ ప్రజలు చలించి మేమున్నామంటూ నాయకులు యువకులు తమ వంతు సహాయంగా వరద బాధితులకు నష్టపోయిన ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తా, కొబ్బరినూనె, పప్పు దినుసులు, సబ్బులు, ఉప్పు వంటి నిత్యవసర వస్తువులను ఇచ్చి రుప్ల తండా వాసులు మానవత్వాన్ని చాటుకున్నారు. వరద బాధితులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు జరిగిన నష్టాన్ని గుర్తించి తమకు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రూప్ల తండా నాయక్, భూక్య భాస్కర్ నాయక్, తండా కార్బరీ గుగులోత్ శంకర్, పోలీస్ మాన్సింగ్ తండా పెద్ద మనుషులు సితారం, శ్రీనివాస్, గణేష్,గని విడిసి సభ్యులు లచ్చిరాం సర్దార్, ఉమ్లా, రాజు, బాబూలాల్, సర్దార్, సంతోష్, మదన్, పరమేష్, పాపారావు, చిన్న నాయక్, అమర్ సింగ్, నర్సింగ్, దేవ్ సింగ్, గోపాల్, వసంత్, దేవి లాల్, గోపాల్, సుధాకర్, గంగారెడ్డి, రవీందర్, యూత్ సభ్యులు రాకేష్, వెంకీ, అరుణ్, గణేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలతోనే వ్యాధులు దూరం

– ప్రభుత్వ వైద్యాధికారి సృజన్ కుమార్





నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తలతోనే వాటికి దూరంగా ఉండొచ్చని నాగిరెడ్డిపేట్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ అన్నారు.. ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట్, చినూర్, కిచ్చన్నపేట్, చిన్నఆత్మకూర్, మాల్తుమ్మెద తండా, జలాల్ పూర్, పల్లె బోగూడ తండా ధర్మారెడ్డి తండా, గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే దోమలు,ఈగలు వ్యాప్తి చెంది టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు సోకుతాయన్నారు. వర్షాకాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 389 ఇండ్లను సందర్శించామని,అందులోని 401 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే లార్వా రాకుండా ,పెరగకుండా తిమ్మోఫాస్ అనే ద్రావణాన్ని పిచికారి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునంద, మణెమ్మ, ఏంఎల్ హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



సదాశివనగర్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం పద్మాజీవాడి గ్రామానికి చెందిన సామల నరసవ్వ (103) ఆరోగ్యంతో మృతి చెందింది. చనిపోయే వరకు ఆమె స్వయంగా పనులు చేసుకుంటూ0డెదని కుటుంబ సభ్యులు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘ మహిళ కమిటీ ఏర్పాటు



భిక్కనూరు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని నగారేశ్వర ఆలయంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాప శివరాములు మరియు ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో భిక్కనూరు బీసీ సంక్షేమ సంఘం మహిళ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల మహిళా అధ్యక్షురాలుగా లింగాల వినీత, మండల ఉప అధ్యక్షురాలిగా లింగాల లావణ్య, మండల ప్రధాన కార్యదర్శిగా చేర్ల యమున , సహాయ కార్యదర్శిగా నాగారపు శ్యామల, మండల పట్టణ అధ్యక్షురాలుగా మూఢ నాగరాణి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో బీసీ మహిళలు గ్రామ వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ వరకు అన్ని రంగాలలో ముందు ఉంటారని, ప్రతి గ్రామంలో మహిళా కమిటీలు వేస్తూ బీసీలను ఏకతాటిపై నడిపిస్తూ, రాజ్యాధికారం పొందేలా కృషి చేసేలా బీసీలంతా ముందుండాలని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 42 %రిజర్వేషన్ను పార్లమెంట్లో ఆమోదించే వరకు పోరాటం ఆగదని, విద్యా ఉద్యోగ రాజకీయాలలో మహిళలకు 50 % రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారోజు మోహనా చారి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులను బరిలోకి దింపుతాం

– ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్



**కల్హే ర్. 14.సెప్టెంబర్. ట(ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా రానున్న స్థానిక ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల ను బరిలోకి దింపుతామని ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ %ా×% రాష్ట్ర అధ్యక్షులు ప్రొపెసర్ గాలి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతామని బీసీలకు 50%, ఎస్సి, ఎస్టీ, మత మైనారిటీ, అగ్రకుల పేదలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీఆరెస్, బీజేపీ పార్టీ లు పేదలకు అధికారం దూరం చేస్తున్నాయని, ఎన్నికలు అంటే కోట్ల రూపాయలు ఖర్చు చేయాలనీ పేద వర్గాల ను ఎన్నికల్లో పాల్గొనకుండ డబ్బు రాజకీయం ఇక సాగదని అన్నారు. ప్రజల కు సేవ చేసే యువ నాయకులు, సామాజిక సేవకులు, విద్యావంతులు, మేధావులు, ఎన్నికల్లో పోటీలో ఉండాలని కోరారు.ం ధనవంతులు ఎన్నికల్లో ఓట్లు కొని ప్రజా ధనం లూటి చేస్తున్నారని ఆరోపించారు. సమసమాజం నిర్మాణం కావాలంటే సేవా దృక్పధం కలిగిన వ్యక్తులు ఎన్నికల్లో గెలుపొందాలని, త్వరలో నే అభ్యర్థులను ఎంపిక చేస్తామని అలిగే జీవన్ తెలిపారు.

## టెట్ పరీక్ష నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

– పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్ మల్లారెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )** 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆయన ఆదివారం మెదక్ లో మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిస్తూ సర్వీసులో ఉన్న ఉ పాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయడం బాధాకరమన్నారు. కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. అదేవిధంగా టెట్ సిలబస్ లో మార్పులు చేయాలని సూచించారు. ఏ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు అదే సబ్జెక్టులో టేట్ పరీక్ష రాసే వీలు ఉండాలన్నారు. అదేవిధంగా అర్హత మార్కులు కులాలవారీగా కాకుండా అందరికీ ఒకే రకంగా ఉండాలని, 40% అర్హత మార్కులుగా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పట్టణంలో పల్లె తేడా లేకుండా జనం గుండెల్లో ఆపద్బాంధవుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కల్హే ర్. 14.సెప్టెంబర్. ట ప్రజా జ్యోతి** కల్హే ర్. నిజాంపేట్. కంగ్టి నారాయణఖేడ్. నాగిలగిద్దా తదితర మండలాలలో జనం మెచ్చిన జననేత . పి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన మున్సిపాలిటీ లోని వారి వెంకటేశ్వర థియేటర్ లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయనేత ఆపదలోఉన్న అంటే నేనున్నా అని అండగా నిలిచే నేత మన ప్రియతమ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుక సినిమా థియేటర్లు జరుపుకోవడం జరిగింది. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ పిసిఆర్ నాయకత్వం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.యువత కీ చేదోడువాదుడుగా సలహాలు సూచనలు చేస్తూ నిరంతరం కృషి చేస్తున్న పిసిఆర్ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు బర్తడే వేడుకలో వెంకటేశ్వర థియేటర్ నందు మేనేజర్ సుభాష్ గౌడ్ వేడుకల్లో మున్సిపల్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు భానాపురం రాజు ముదిరాజ్. విట్టల్ మాజీ ఎంపిటిసి.కట్ట సంజీవ్ రెడ్డి . మజారుద్దీన్. మారుతి రావు మాజీ వార్డు సభ్యులు. సంగ్రామ్ రాథోడ్. ఇమ్రాన్. వీరేశం. యాదులాల్. భగవాన్ నగేష్. హాజీ. సంజు. పవన్ రాథోడ్. వెంకటేశం సేట్. శ్రీనివాస్ గౌడ్.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సిద్దిపేట, సెప్టెంబర్ 14, ( ప్రజాజ్యోతి) :** పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రం లోని పారిపల్లి హైస్కూల్ 1995–96 బ్యాచ్ విద్యార్థులు తమ ఉ పాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అందరూ తమ స్కూల్ రోజుల అనుభవాలను పంచుకోగా, ఉపాధ్యాయులు విద్యార్థుల విజయాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు.పాత స్నేహితులు, సహచరులు మళ్లీ కలుసుకోవడంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది. సమ్మేళనంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు నిర్వహించగా, అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్ల గడువు పొడిగింపు



**సిద్దిపేట, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2025%–%26 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలు మరియు పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సర కోర్సుల్లో అడ్మిషన్ల గడువును విశ్వవిద్యాలయం పొడిగించిందని రీజినల్ కోఆర్డినేటర్ డా. ఎం. శ్రద్ధానందం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చివరి తేదీగా సెప్టెంబర్ ఇరవై ఆరవ తేదీ వరకు అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ సొసైటీ, పాలిటెక్నిక్, ఐటీఐ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులు అని తెలిపారు. పీజీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు డిగ్రీ లేదా తత్సమాన కోర్సు ఉ త్తీర్ణులు అర్హులు అని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, అవసరమైన సర్టిఫికెట్ల ఒరిజినల్స్ , జిరాక్స్ ప్రతులతో సమీప అభ్యాసకుల సహాయ కేంద్రంలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. అనంతరం మీ సేవా , ఇంటర్నెట్ సెంటర్లలో ఫీజు చెల్లించి, రిజిస్ట్రేషన్ ఫారం మరియు జిరాక్స్ కాపీలు అభ్యాసకుల సహాయ కేంద్రానికి సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానిక అభ్యాసకుల సహాయ కేంద్రం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్దిపేటను సంప్రదించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382929615 నంబర్లలో సంప్రదించ వచ్చన్నారు.

# యూరియా కొరతతో అన్నదాతల అవస్థలు

– తెల్లవార ముందుకే చెప్పులు పట్టా పాస్బుక్కులతో క్యూలైన్లు
– పంట చేతికి వచ్చే సమయానికి యూరియా దొరకకపోవడంతో అన్నదాత వ్యవస్థలు తప్పడం లేదంటున్నారు
– రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది ఎద్దు బాగుంటే వ్యవసాయం బాగుంటుంది
– జిల్లాలో ఎక్కడ చూసినా యూరియా కొరత తప్పడం లేదు






**మనోహరాబాద్, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి)** యూరియా కొరతతో అన్నదాతలకు తప్పని అవస్థలు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే చెప్పులు పట్టా పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు క్యూ లైన్ లో పెట్టి యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. పంట చేతికొచ్చే సమయానికే యూరియా దొరకకపోవడంతో మొక్కజొన్న వరి పంటలు ఎదగడం లేదని రైతుల ఆవేదన చెందుతున్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది, ఎద్దు బాగుంటే వ్యవసాయం బాగుంటుంది, అని అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడుతున్నారు. రైతులకు యూరియా అందించలేని ప్రభుత్వం అసమార్థత పాలన కొనసాగిస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా వాసులు ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పించలేకపోతుందని రైతులకు యూరియా అందించాలని అసమార్థుల పాలన మానేసుకొని ఇండ్లలో కూర్చోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఈరోజు వస్తుంది యూరియా అని మాయ మాటలు చెప్పి తర్వాత ఈరోజు రావడం లేదు అనడంతో జాతీయ రహదారులపై రాస్తారోకోలు ధర్నాలకు దిగాల్సి వస్తుందని అన్నదాతలు తన గోడు విలపించుకుంటున్నారు. పంటలు చేతికి రాక యూరియా దొరకక ఈటి వల్ల కురిసిన కుండపోత వర్షానికి పంటలు నష్టపోయి అప్పుల పాలయ్యామని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు యూరియా తెప్పించాలని రైతుల కోరుతున్నారు.

# ప్రారంభమైన బొడ్డెమ్మ పండుగ





**కొండపాక సెప్టెంబర్ 14 …ప్రజా జ్యోతి** బొడ్డెమ్మ పండుగ ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలో జరుపుకునే ఒక సంప్రదాయ పండుగ. ఇది ముఖ్యంగా అమ్మాయిలకు సంబంధించిన పండుగగా పరిగణించబడుతుంది. బతుకమ్మ పండుగకు ముందుగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగ తెలంగాణలో బొడ్డెమ్మ పండుగ ప్రసిద్ధి చెందింది .భాద్రపద మాసంలో వచ్చే పౌర్ణమి రోజు బొడ్డెమ్మ పున్నమి అని పిలువబడుతుంది. ఈ పాడుగను పంచమి నుండి చతుర్దశి వరకు తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. పండుగలో మట్టి తీసుకుని, పుట్టమన్నుతో ఐదు అంతస్తులుగా బొడ్డెమ్మను తయారు చేస్తారు. దానిని ఎర్ర మట్టి, బియ్యం పిండి, కుంకుమ, పసుపు, పూలతో అలంకరిస్తారు. ప్రతిరోజూ కోలాటాలు, పాటలు, నృత్యాలతో వేడుకలు జరగడం పండుగ ముఖ్యాంశాలు. ఈ పండుగలో సాయంత్రం తరవాత బొడ్డెమ్మను ఇంటి ముందు చావడిలో పెట్టి తిరుగుతూ సాంప్రదాయ పాటలతో కోలాటాలతో సందడి చేసి స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తారు. బొడ్డెమ్మ పండుగకు వేర్వేరు ప్రాంతాలనుబట్టి పీట బొడ్డెమ్మ, గుంట బొడ్డెమ్మ, పందిరి బొడ్డెమ్మ, బాయి బొడ్డెమ్మ అనే నాలుగు రకాలు ఉంటాయి. పండుగలో బాలికలు గౌరీదేవి పూజ చేస్తారు, గౌరీ పూజకు సంబంధించిన పాటలు, కీర్తనలు పాటిస్తూ, బొడ్డెమ్మ చుట్టూ నృత్యాలు చేస్తారు. కొంతమంది ఈ పండుగను నోముగా కూడా చేస్తారు, ఇది పెళ్లి కానీ ఆడపడుచులు అమ్మాయిలకు ప్రత్యేకమైనది. ఈ పండుగ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో అన్ని గ్రామాలలో కనిపిస్తుంది పూర్వకాలంలో ప్రతి సంవత్సరం ప్రతి ఇంటిలో బోడ్డేమ్మను చేసి ప్రత్యేకంగా అలంకరించేవారు. కానీ మారుతున్న నేటి సమాజంలో బొడ్డెమ్మ అంటే ఏమిటో అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి ఇప్పటికి కొన్ని ప్రాంతాలలో కర్రాతో చేసిన బుడ్డెమ్మను జాజుతో అలంకరించి పూల తో అలంకరించి బొడ్డెమ్మ పండుగ జరుపుకుంటున్నారు.

## ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలి

– దుబ్బాకలో ఆర్ఆర్ మెస్ ప్రారంభం – దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు



**దుబ్బాక ప్రతినిధి ,సెప్టెంబర్ 14 ,(ప్రజా జ్యోతి)** ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించినట్టయితే ఎంతో లాభదాయకంగా ఉంటుంది అని దుబ్బాక ఎస్సై కీర్తి రాజు అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలో పోచమ్మ గుడి వెనక బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రాజ్ మెస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై కీర్తి రాజు మాట్లాడుతూ… దుబ్బాక పట్టణానికి ఎక్కడేక్కడి నుండో ప్రజలు వస్తుంటారని అలాంటి ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తే మరింత లాభదాకంగా ఉంటుందన్నారు. ప్రజల మన్నాలను పొందినప్పుడే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మెస్ యజమానులు వచ్చే కస్టమర్లను గౌరవించాలని యజమానులకు సూచించారు. అంతేకాకుండా భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది బుస్స ప్రవీణ్, దిలీప్, శ్రీనివాస్ ,ప్రశాంత్, మెస్ యజమానూలు పరశు రాములు, రాజు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందు వాహిని సేవా సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు

– భూమి పూజ చేసిన హిందూ సేవా సమితి సభ్యులు



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ‾నెల 22 వ తేదీ నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున వేద పండితులు ప్రసాద్ జి ఆధ్వర్యంలుఝో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ… గత ఏడు సంవత్సరాలుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు హిందూ వాహిని సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే 8 వ వార్షికోత్సవం కన్నుల పండగ గా నిర్వహించేందుకు నేడు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కావున దుబ్బాక పట్టణ ప్రాంత ప్రజలందరూ అమ్మవారి సేవలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు



**నంగునూరు సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 15 తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవులపల్లి బాలరాజు అన్నారు ఆదివారం నాడు మండల కేంద్రమైన నంగునూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన హామీలలో చేయూత వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత బీడీ కార్మికులు గీత కార్మికులు వికలాంగుల పెన్షన్లు 2016 నుండి 416కు 416 నుండి 616 పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 15న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ అధికార ప్రతినిధి దేవులపల్లి శంకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి కనకయ్య నంగునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ విహెచ్పిఎస్ కూర ఎల్లం రాము లతోపాటు తదితరులు పాల్గొన్నారు.ఖ

## కస్తూర్బా బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామం లోని కస్తూర్బా బాలికల విద్యాలయం ను జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్‌లను పరిశీలించి బోధన, హాజరు వివరాలు తెలుసు కున్నారు. విద్యార్థులతో భోజనం నాణ్యతపై మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. విద్యాలయం నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.



# పరిగి మండలంలో గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా?



## అధికారుల నిర్లక్ష్యం, నష్టపోతున్నా ప్రజలు

**పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలో గ్యాస్ సిలిండర్ల విక్రయాల్లో జరుగుతున్న అక్రమాలు సామాన్య ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పరిగి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ ఆర్ పిఎస్) ఆరోపించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కమర్షియల్ సిలిండర్ (19 %దివీ%) ధర ?1835, డొమెస్టిక్ సిలిండర్ (14.2 %దివీ%) ధర ?913.50. అయినప్పటికీ, అనేక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టీ స్టాళ్లు, హోటళ్లు రెస్టారెంట్లు మొదలగునవి తక్కువ ధర కారణంగా చట్ట విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ, వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారని ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిస్థితి వలన ఒకవైపు కమర్షియల్ సిలిండర్లకు డిమాండ్ తగ్గిపోతుండగా, మరోవైపు డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్‌లో నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయించే అక్రమ వ్యాపారం విస్తరిస్తోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులపై సంబంధిత అధికారులు పెద్దగా స్పందించకపోవడం వల్ల సాధారణ వినియోగదారులు నష్టపోతున్నారని అన్నారు. ఈ అక్రమ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, కొంతమంది వ్యాపారులు డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్‌లో నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా, ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లు గ్యాస్ వినియోగం మాత్రమే కాకుండా పరిశుభ్రతలో కూడా నిర్లక్ష్యం చూపుతున్నాయి. కస్టమర్ల ఆరోగ్యాన్ని విస్మరించి మురికిగా వంటగదులు నడపడం, నాసిరకం ఆహారాన్ని విక్రయించడం రోజురోజుకి పెరుగుతోంది. మున్సిపల్ కమిషనర్ ఈ అంశంపై దృష్టి పెట్టి, ఆహార నాణ్యత తనిఖీలు, శుభ్రత ప్రమాణాలపై కఠిన పరిశీలనలు చేయాలని మేము డిమాండ్ చేశారు.

**హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ ఆర్ పిఎస్) డిమాండ్లు :**

1. పరిగి మండలంలో డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. 2. హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్లు తప్పనిసరిగా వాడేలా కఠిన నియంత్రణలు అమలు చేయాలి. 3. మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా ఆహార నాణ్యత మరియు పరిశుభ్రత తనిఖీలు చేయాలి. 4. వినియోగదారులు ఎక్కడైనా అధిక ధరలకు సిలిండర్లు విక్రయిస్తే వెంటనే లీగల్ మెట్రాలజీ మరియు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయాలి. హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ఈ అంశంలో అధికారులు తక్షణమే న్యాయపూర్వక చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# రోడ్ల పైన పారుతున్న మురుగునీరు

-రోడ్లపైన విచ్చలవిడిగా చెత్త డంపింగ్





**తాండూర్ సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం కారణంగా రోడ్లపైనే మురుగునీరు నిలిచిపోతుంది. దీంతో దోమలు, పందులు చేరిపోయి రహదారి అంతా మురికి కోపంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. అదే రోడ్డు మీద కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోజు తీవ్రమైన దుర్వాసన మధ్యన రాకపోకలు సాగిస్తున్నారు. ఇలాగే ఉంటే దోమల బెడదతో విషపూరితమైన రోగాల బారిన పడక తప్పదని పలువురు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఆసుపత్రి ఆవరణతో పాటుగా నర్సింగ్ కళాశాల ప్రాంతాలన్నీ పూర్తిగా అధ్వానంగా మారిపోయాయని విమర్శలు ఉన్నాయి. నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో ఎమర్జెన్సీ వాహనాలు సైతం పార్కింగ్ చేయడంతో దోమల బాధలు భరించలేకపోతున్నట్లు చెప్తున్నారు. రోగాలు వస్తే కానీ ఆసుపత్రికి వస్తారు ఆలా కాకుండా ఆసుపత్రికి వస్తేనే రోగాలను తీసుకెళ్లే ఘటనలు ఇక్కడ కనిపిస్తున్నాయని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆసుపత్రి రోడ్ల పైన మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** మనసును దేహంతో అనుసంధానం చేస్తూ ఆరోగ్యవంతులైన పౌరులను తయారు చేయడంలో యోగా ఎంతో బాగా ఉపయోగపడుతుందని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. అంతర్ జిల్లాల యోగా పోటీలలో శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు అత్యధిక బహుమతులు అందుకోవడాన్ని అభినందించారు. బహుముఖ రంగాలలో ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శించిన వారే తాము సంపూర్ణ విద్యార్థులుగా రాణించడమే గాక దేశాన్ని అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి తోడ్పడతారని చెప్పారు. మన దేశం యోగాకు పెట్టింది పేరు అని, యోగా ఆరోగ్యంతో పాటు మంచి అంగ సౌష్టవాన్ని ఇస్తుందని, కాబట్టి పాఠశాలలో అన్ని రకాల నైపుణ్యాలతో పాటు శ్రీ చైతన్య యోగాకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు. రంగారెడ్డి, మేడ్చల్ భువనగిరి నల్గొండ, హైదరాబాద్ అంతర్ జిల్లాల యోగా పోటీలలో 5 జిల్లాలు 90 బ్రాంచ్ లలో విద్యార్థులు నుంచి 300 ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు అత్యధికంగా 15 బహుమతులు అందుకున్నారు. మొదటి బహుమతి గోల్డ్ మెడల్ కాగా ద్వితీయశ్రేణిలో 4 సిల్వర్లు మిగిలిన నాలుగింటిలో తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, ప్రిన్సిపల్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపల్ సంతోష్, డీన్ ఉమాకాంత్, ఇన్చార్జి రాజశేఖర్, యోగా టీచర్ స్రవంతి మరియు ఉపాధ్యాయి ని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్నూర్ సోమరం గ్రామాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు





**ధారూర్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మున్నూర్ సోమరం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులతో కలిసి ఆదివారం మున్నూర్ సోమారం గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీరు రాకపోవడంతో ఊరి చివర ఉన్న చేతిపంపు నుండి నీటిని తీసుకొస్తున్నామని ప్రజలు తెలిపారు. ట్యాంకర్ ద్వారా నైనా నీరు సరఫరా చేయమని అడిగితే ట్రాక్టర్ డిజిల్ లేదని అధికారులు చెబుతున్నారని ప్రజలు తెలిపారు. దీంతో తామే తలాయిన్ని డబ్బులు వేసుకొని డీజిల్ పోయించి నీటి ట్యాంకర్ ను తెచ్చుకున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపైనే పారుతుందని గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను తీసుకువెళ్లడం లేదని, దీంతో విష జ్వరాలు వచ్చి ఇబ్బందులకు గురవుతున్నామని మండల నాయకులకు మహిళలు తెలిపారు. వీరి వెంబడి మైనార్టీ నాయకుడు ఆఫీస్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సిములు, మాజీ సర్పంచ్ రాములు, సీనియర్ నాయకుడు రాంచంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వివాహ గమ్యస్థానంగా ఎదగాలి

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఘనంగా సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్14 (ప్రజాజ్యోతి):** తెలంగాణ వివాహ గమ్యస్థానంగా ఎదగాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర పర్యాటక శాఖ మద్దతుతో హైదరాబాద్‌లోని అక్షయ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నాలుగో టీసీఈఐ సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ గ్లోబల్ 2025ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈవెంట్ ఇండస్ట్రీ అనేది కలలను నిర్మించే ఆర్కిటెక్టులకు నిలయమన్నారు. వీరంతా అద్భుతమైన క్షణాలను సృష్టించే కళా కారులు అన్నారు. ఇద్దరు వ్యక్తులను మాత్రమే కాదని, రెండు కుటుంబాలను, రెండు సంస్కృతులను కలిపే వారధిగా పని చేస్తున్నారని చెప్పారు. మనం వెడ్డింగ్ డెస్టినేషన్ల గురించి ఆలోచించినప్పుడు ఎక్కువగా రాష్ట్రానికి బయట ఉన్న ప్రాంతాలనే గుర్తు చేసుకుంటామన్నారు. కానీ తెలంగాణ ఈ భావనను మార్చడానికి సిద్ధంగా ఉందన్నారు. మన రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి బడ్జెట్‌కు సరిపో యేలా.. గ్రాండ్ గా వెడ్డింగ్‌లు నిర్వహించేందుకు అందమైన వేదికలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతిష్ఠాత్మక వెడ్డింగ్ ప్లానర్ల అందరికీ నా మనవి ఏమిటంటే.. తెలంగాణను కొత్త దృష్టితో చూడండి, దేశ, విదేశాల్లో మీ క్లయింట్లకు ఈ గమ్యస్థానాలను పరిచయం చేయండి. తెలంగాణ టూరిజం మీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ అందమైన వేదికలను ప్రపంచానికి చూపించేందుకు మీ సహకారం కావాలి. దయచేసి మీ పరిధిని దక్షిణ భారతానికి మాత్రమే పరిమితం చేయకండి. మీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందగల గొప్ప ప్రతిభ ఉంది. అందువల్ల, తదుపరి ఎడిషన్‌ను ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాన్ఫరెన్స్‌గా రూపొందించాల్సిన సమయం ఇదేనని' చెప్పారు. తెలంగాణను ప్రముఖ వెడ్డింగ్ డెస్టినేషన్‌గా మారుద్దామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వెడ్డింగ్ ఇండస్ట్రీలో తెలంగాణకు అగ్ర స్థానాన్ని తీసుకురావడానికి మనమంతా కలిసి ముందడుగు వేద్దామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. తెలంగాణకు అగ్రగామి వెడ్డింగ్ డెస్టినేషన్‌గా ఎదిగే సామర్థ్యం ఉన్నప్పటికీ, పెద్దస్థాయి వివాహాలు ఎక్కువగా జరగడం లేదన్నారు. రాజస్థాన్, కేరళ వంటి ఇతర రాష్ట్రాలు ఇప్పటికీ ముఖ్యమైన గమ్యస్థానాలుగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు మూడు ప్రత్యేకమైన ప్రదేశాలను వెడ్డింగ్ డెస్టినేషన్లుగా ప్రచారం చేయాలని నిర్ణయించామన్నారు. ఇవన్నీ నగరానికి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. అవి.. అనంతగిరి, నాగార్జునసా గర్, సోమశిల అన్నారు. వివాహ ప్రణాళికకర్తలకు, ముఖ్యంగా రాష్ట్రా నికి వెలుపల నుంచి వచ్చే వారికి సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అత్యంత సులభంగా సేవలు పొందే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కాంగ్రెస్‌కు 450 పైగా ప్రతినిధులు, 600 మందికి పైగా సందర్శకులు హాజర య్యారు. భారతదేశ వెడ్డింగ్, ఈవెంట్స్ రంగానికి ఒక కీలక ఘట్టంగా చెప్పవచ్చు. అంతర్జాతీయ వక్తలు అలీ బక్తియార్, స్టెఫానీ, గిడియాన్, పర్వరిట్ మాస్టర్ క్లాస్లు నిర్వహించారు. కళా నైపుణ్యం, ఆచారాలు, సాంకేతికత, సాంస్కృతిక కలయిక వంటి విభాగాలపై మాట్లాడారు. భారత ప్రొఫెషనల్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎదగడానికి ప్రేరణ పొందారు. ఫ్లోరల్ ఎక్స్‌ట్రావగాంజాలో డిజైనర్లు తమ ప్రత్యేక డెకర్ కాన్సెప్ట్‌లతో ప్రేక్షకులను మెప్పించారు. స్వాన్ వెడ్డింగ్ అవార్డ్స్ కోసం దేశవ్యాప్తంగా 150 నామినేషన్లు వచ్చాయి. వ్యాపారాలు పెంచేందుకు, ఆవిష్కరణలు, ప్రాక్టికల్ స్ట్రాటజీ డైనమిక్ వర్క్‌షాప్‌లు, ప్యానెల్ చర్చలు జరిగాయి. దక్షిణ భారతీయ సంగీతం, నృత్యం, కళల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇది కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాకుండా, వెడ్డింగ్ ప్రపంచానికి ఒక నిర్వచక ఘట్టంగా నిలిచింది. ప్రపంచంలో అత్యంత ఆకట్టుకునే వెడ్డింగ్ గమ్యస్థానంగా ఇది నిలిచింది. దీని ప్రభావం ఈ రెండు రోజులకు మించిన అంతర్జాతీయ గుర్తింపును అందిస్తుంది. ఈ కార్యక్రమంలో టీసీఈఐ అధ్యక్షులు ఏ బలరాం బాబు, జాతీయ కార్యదర్శి రవి బురా, కోశాధికారి తౌఫిక్ ఎం ఖాన్, సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సమన్వయకర్త ఎం సాయి శ్రవణ్, సహ-సమన్వయకర్తలు హిరీష్ రెడ్డి, మహబూబ్ షేక్, కార్తీక్ వెపురి, ఆర్యన్ రాజ్‌పుత్, శరణ్ కందాల, ప్రవీణ్ అగర్వాల్, నితికా ఖండేల్వాల్ పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్దే మా ప్రధాన ధ్యేయంగా పని చేస్తాం





- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
- సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి.
- త్వరలో పాపిరెడ్డి కాలనీ లింక్ రోడ్డు పనులు పూర్తి చేసి వాహనదారులకు ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామని హామీ
- పాపిరెడ్డి నగర్‌లో వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్‌లో రూ. 1 కోటి 40 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులతో, స్థానికవాసులతో కలసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ప్రజలు విద్యుత్, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగ కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తూ, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించి కృషిచేస్తామన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వారి విమర్శలకు సరైన సమయంలో సమాధానం చెబుతామని... ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. వర్షపు నీటి ప్రవాహం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని.. శాశ్వత పరిష్కార దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కాలయాపన చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాలుగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరద నీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నీటి ప్రవాహం కోసం చర్యలు తీసుకున్నామన్నారు. చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సైతం వర్షపు నీరు ప్రవహించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించి కార్యచరణ చేపడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండుటకై రాంపులను, అరువులను తొలగించాలని సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి నాణ్యతతో చేపట్టాలని స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, కుమార్, విజయ్, ఖాసీం, కొండల్ రావు, శ్రీనివాస్ యాదవ్, వినోద్, కొండయ్య, రాజేష్, అంజయ్య, యాదయ్య, సుభాష్, రమణ, ఆంజనేయులు, సాయిరామ్, వినోద్, డేవిడ్, రాజు, ఆంజనేయులు, సురేష్, కిరణ్, మురళి, కుమారి, కృష్ణవేణి, సురేఖ, లక్ష్మి, స్థానిక బస్తీవాసులు, విద్యుత్ విభాగం సభ్యులు, వాటర్ వర్క్స్ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ మ్యాన్ హోల్ పనుల పరిశీలన

జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ హాయత్నగర్ ఆర్టీసీ కాలనీలో భూమి లోపల కుంగిన డ్రైనేజీ మ్యాన్ హోల్ వలన లెక్చరర్స్ కాలనీ, వినాయక్ నగర్ కాలనీ, వినాయక నగర్ కాలనీ ఫేస్ -2, ఆర్టీసీ కాలనీ మరియు ఆర్టీసీ ఎక్స్టెన్షన్ నుండి వచ్చే డ్రైనేజీ నీరు ఎక్కడికక్కడ మాన్యువల్స్ పొంగుతుండడంతో దగ్గరుండి జలమండలి యంత్రాంగంతో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరమ్మత్తుల పనులు చేయించడం జరిగింది.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రెండు, మూడు రోజుల క్రితం నుండి కురిసిన భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ మాన్ హోల్స్ లో వివిధ వ్యర్థ పదార్థాలు ఉండడంతో ఒక్కసారిగా ఆర్టీసీ కాలనీ సాయిబాబా దేవాలయం, వినాయక్ నగర్ కాలనీ రోడ్డు నెం:-17 మరియు వి ఎన్ సి రోడ్ నెంబర్ 29,30,31 రోడ్లన్నీ డ్రైనేజీ నీళ్లతో చెరువుల తలపించడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్న సమస్యను తాత్కాలిక పరిష్కారం చేయడం జరిగింది. అదేవిధంగా రోడ్లపై పొంగుతున్న డ్రైనేజీ సమస్య ఎక్కడి నుండి అని పర్యవేక్షించగా ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు నెం:-4 లో నుండి వెళ్లే ట్రంక్ లైన్ 16 ఫీట్ల లోతు గల మాన్ హోల్ కుంగిపోవడం వలన సమస్య ఏర్పడిందని జలమండలి అధికారులు వెంటనే స్పందించి పనులు వేగవంతంతో కొనసాగించడం జరుగుతుంది. దాదాపు ఐదు కాలనీలలో పొంగుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కావడంతో పాటు శాశ్వత పరిష్కారంగా కొన్ని లైన్లు డైవర్షన్ చేయడం వలన మళ్ళీ సమస్య ఏర్పడకుండా ఉండే విధంగా పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి మేనేజర్ రాజు, రాజేందర్ బాబు మరయు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కళ్ళెం శంకర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, రుక్మారెడ్డి, రమణ, గుర్రం బలరెడ్డి, యాదగిరి గౌడ్, పి.ప్రవీణ్ గౌడ్ మరయు కాలనీ వాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను విద్యకు దూరం చేస్తారా.?

- గోవింద్ నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**పరిగి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ చెల్లించకుండా విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతున్నదని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ అన్నారు. బకాయిలు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు కళాశాలలు మూసివేస్తాము అని అంటుంటే విద్య శాఖ భాద్యతలు చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారాని ప్రశ్నించారు. వెంటనే బకాయిలో ఉన్నా ఫీజు రియాంబర్స్మెంట్ చెల్లించాలని, హాస్టల్ లలో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం ఫీజు రియాంబెర్స్మెంట్ చెల్లించకపోవడం ఏంది అని ప్రశ్నించారు. వెంటనే చెల్లించని యెడల రాష్ట్రం లో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలోవిద్యార్థుల కోసం రాష్ట్రం బంద్ కు పిలుపునిస్తాము అని అన్నారు.

# మిలాద్-ఉన్-నబి ర్యాలీలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగగా జరుపుకునే మిలాద్ ఉన్ నబి పండుగా సందర్భంగా ఆదివారం పరిగి పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో పరిగి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జాక్ రవి, మునీర్, మీర్ తాహేర్ అలీ మౌలానా తోపాటు హాజీ పటేల్, ఆసిఫ్, ఉస్మాన్, మత పెద్దలు, ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న రోడ్డు పనులు

- రూ 15 కోట్ల నిధులతో 3.5కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం
- వివరాలు వెల్లడించిన రహదారుల శాఖ డిప్యుటీ ఈఈ శ్రావణ్ కుమార్





**తాండూర్ సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం గ్రామ శివారులోని బైపాస్ రోడ్డు వరకు చేపట్టనున్న నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రూ 15 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణం త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు తాండూర్ సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణం విలియ మూన్ పాఠశాల నుండి అంతారం గ్రామ శివారులోని బైపాస్ రోడ్డు వరకు సుమారు 3.5 కిలోమీటర్ల మేరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం పనులు జరుగుతాయని చెప్పారు. అందులో భాగంగా 1.5 మీటర్ల వెడల్పుతో డివైడర్ ఏర్పాటు చేయగా రెండు వైపులా ఏడు మీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి రోడ్డు పనులు త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు. డివైడర్ మధ్య భాగంలో సెంటర్ లైటింగ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో వాహనదారులు, ప్రయాణికుల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

# ఘనంగా మిలాద్ నునబి పండుగ సందర్భంగా ర్యాలీ



**లాలాల్, సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :** యలల మండల పరిధిలోని దేవనూరు గ్రామంలో ఆదివారం మిలన్ నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్దపులి ఖాసిం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లాగా ప్రతి సంవత్సరం దేవనూరు గ్రామంలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు గణపతుల నిమజ్జనం సందర్భంగా పండుగను వాయిదా వేసుకుని ఈరోజు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ ర్యాలీ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది హిందూ ముస్లిం ఆ పండగ కాకుండా క్రైస్తవులు నిర్వహించే పండుగలు కూడా గ్రామస్తులు అందరము ఐక్యమత్యంగా కుల మతాల కచ్చితంగా పండుగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ ర్యాలీకి సహకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చారి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ పాషా మైబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చల్లా నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి ప్రతినిధి :** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నర్సింహా రెడ్డి జన్మదిన వేడుకలు చంద్ర గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కౌన్సిలర్లు అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి శాల్వాలతో సత్కరించి అభిమానుల మధ్యన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు.

## 4 దశాబ్దాలుగా మానవ సేవే మాధవ సేవ గా రోటరీ క్లబ్ సేవలు

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 14,ప్రజాజ్యోతి

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావిస్తా.రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత





40ఏండ్లుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తుంది.రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం ఆదర్శనీయం.నివారించే అందత్వం ప్రపంచంలో సగం భారత దేశం లో ఉంది.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి శస్త్ర చికిత్స కోసం మైక్రో శస్త్ర చికిత్స మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది కంటి వైద్యులు కూడా ఉన్నారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలి.రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాయికల్ జగిత్యాల లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ ,రోటరీ క్లబ్ సభ్యులు చారి,కొత్త ప్రతాప్,సిరిసిల్ల శ్రీనివాస్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,డా.వెంకటేశ్వర్ ,డా.ధీరజ్,డా.విజయ్,కరవత్తుల భూమన్న, ఎన్నాకులఅశోక్,మాజీ వైస్ ఎంపీపీ సురేందర్,కోలగని సత్యం,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,పాలోజి సత్యం,శేఖర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసిన నవదుర్గ సేవా సమితి సభ్యులు

జగిత్యాల, సెప్టెంబర్ 14,ప్రజాజ్యోతి

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన నవదుర్గ సేవా సమితి సభ్యులు.నవదుర్గ సేవా సమితి ట్రస్ట్ జగిత్యాల వారి



ఆధ్వర్యంలో గోవింద్ పల్లి నవదుర్గ పీఠ క్షేత్రం దుర్గ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి అందజేశారు.

## జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 5 సం. కఠిన కారాగార శిక్ష, 50,000 వేల జరిమాన : సుప్రీంకోర్టు తీర్పు

జగిత్యాల, సెప్టెంబర్, 14, ప్రజా జ్యోతి

దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు. పాత్రికేయులను బెదిరించిన తిట్టిన లేదా కొట్టిన రూ.50 వేల జరిమానా ఐదేళ్ల కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.ఈ మేరకు



ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు.అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## పలుకులో ప్రేమ సహాయం గుర్తుండిపోతుంది, గాయం మరువలేం

### మాట మానవతకు ప్రతిబింబం సహాయం పరమౌషధం, గాయం పరమశాపం

గోల్లపల్లి, సెప్టెంబర్, సోమవారం 15 (ప్రజా జ్యోతి):

మనిషి జీవితంలో మాటలకు, సహాయానికి అపారమైన శక్తి ఉంది. మన మాటల్లో ఇష్టాన్ని, మన కళ్ళల్లో కష్టాన్ని గుర్తించి అర్థం చేసుకున్నవారే నిజమైన ఆత్మీయులు. మనం పంచే మాటల్లో సానుభూతి ఉంటే అవి పూవులా హృదయాన్ని తాకుతాయి. మనం పలికే వాక్యాల్లో కఠినత ఉంటే అవి ముళ్లా గుచ్చుతాయి. అందుకే సనాతన ధర్మం చెబుతుంది %-% వాక్కే దేవతా స్వరూపమని, మాటలు దేవుని వరమని. మనం వాటిని ఎలా ఉపయోగిస్తామన్నదానిపైనే అవి ఔషధమవుతాయా లేక శాపమవుతాయా అన్నది ఆధారపడి ఉంటుంది. జీవితంలో మనిషి గురించి మరొక మనిషికి ఎప్పటికీ మరచిపోలేని రెండు విషయాలు ఉంటాయి. ఒకటి చేతితో చేసిన సహాయం. సహాయం చిన్నదైనా, పెద్దదైనా అది శాశ్వత ముద్ర వేస్తుంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, కష్టంలో ఉన్నవారికి చేయి అందించడం, అవసరమైన వారికి సాయం చేయడం ఇవన్నీ దేవుని పూజలకంటే గొప్పవే. ఎందుకంటే వేదాలు చెప్పినట్లు "పరమేశ్వరుని సేవ మానవసేవలోనే



దాగి ఉంటుంది." ఈ సహాయం మాత్రమే జీవితాంతం గుర్తుండిపోతుంది. రెండవది మాటలతో మనసుకు చేసిన గాయం. గాయం ఒక క్షణంలోనే జరుగుతుంది, కానీ దాని బాధ సంవత్సరాల తరబడి మనసులో మిగులుతుంది. ఒకరిని అవమానించడానికి, చిన్నచూపు చూడడానికి లేదా దూషించడానికి పలికిన మాటలు క్షణాల్లో సంబంధాలను కూలగొడతాయి. సంబంధాల బంధంలో ఎప్పటికీ మానని పగుళ్లు పుడతాయి. అందుకే పెద్దలు ఎప్పుడూ అన్నారు %-% "మాట వజ్రం కంటే పదునైనది, బాణం కంటే వేగమైనది." మన మాటలు మనిషి మనసును గెలుచుకోవచ్చు, లేక గాయపరచవచ్చు. మన సహాయం మనిషి హృదయంలో శాశ్వత ముద్ర వేసే శక్తి కలిగి ఉంటుంది. అందువల్ల మనం జీవితంలో ప్రతిదీ జాగ్రత్తగా చేయాలి. "పలుకులో ప్రేమ, పనిలో దయ, హృదయంలో కరుణ" ఉంచినప్పుడే మానవుడు నిజమైన మానవుడవుతాడు. ప్రతి మనిషి తన వాక్కు, తన సహాయం ద్వారా సమాజానికి వెలుగుని పంచగలడు. అదే సమయంలో తన కఠిన మాటలతో చీకటిని సృష్టించగలడు. కాబట్టి మన మాటలను పువ్వులా సువాసనతో, మన చేతులను సేవలతో, మన హృదయాన్ని దయతో నింపుకోవడం ప్రతి ఒక్కరి ధర్మం. ఇదే సనాతన ధర్మం బోధిస్తున్న శాశ్వత సత్యం.

అనంతుల భూమయ్య సామాజికవేత్త

## అన్నదాతల యూరియా అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**-6.12లక్షల మెట్రిక్ టన్నులు పంపిన కేంద్రం..**

**-1.76లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంవద్ద నిల్వలు..**

**-19,600వేల మెట్రిక్ టన్నులు పంపిణికి సిద్ధం..**

**-బ్లాక్ మార్కెటులో రైతుల సబ్సిడీ యూరియా..**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి ధ్వజం..**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్14

తెలంగాణా రాష్ట్రంలో యూరియా కోసం రైతులు పడుతున్న అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉందని, అయినా యూరియా కొరత ఏర్పడటం సందేహాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు వ్యాపారులతో కుమ్మక్కై యూరియాను బ్లాక్ మార్కెటుకు తరలించారని ఆరోపించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి తనకు ఆప్తుడని పదేపదే ప్రకటించే ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గంలో రైతులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం



సరిపడా నిల్వలు పంపించినారని ముఖ్యమంత్రి తెలుపగా, మంత్రులు మాత్రం ఆ నెపాన్ని కేంద్రంపై రుద్దే విఫల ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షా 85వేల మెట్రిక్ టన్నుల డిఏపి, 7లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ఎన్పికెఎస్, 42వేల మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి సకాలంలో రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం సరఫరా చేసిందని సురేష్ రెడ్డి లెక్కలు బహిర్గతం చేశారు. రైతులకు యూరియా సరిగ్గా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలు, 420హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు తగిన గుణపాటం చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల బావాజాలాన్ని గ్రామ గ్రామాన, గడప గడపకు తీసుకువెళ్తాము

### తమ హక్కులను సాధించుకునేందుకు చైతన్యంతో పోరాడాల్సిన అవసరం ఉంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి)

కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా బీసీ రాజ్యాధికార సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు బీసీలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎన్నో నష్టాలు చవిచూసినప్పటికీ ఇకపై మౌనం వహించకుండా, తమ హక్కులను సాధించుకునేందుకు చైతన్యంతో పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం నింపడం కోసం తాను ఇప్పటికే పలు పుస్తకాలు, వ్యాసాలు రాసిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామ గ్రామాన, గడప గడపకు బీసీ బావాజాలాన్ని తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా, గతంలో హైదరాబాదులోని తాజ్ కృష్ణ హొటల్లో జరిగిన బీసీ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని కులగణన చేపట్టేలా



పొందుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులతో పాటు, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం, ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, బీసీ నాయకులు సబ్బని వెంకట్, బిసిఐఎఫ్ జిల్లా నాయకులు



ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. అదే విధంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటం చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో ఇప్పనపెల్లి సాంబాన్, మాజీ జెడ్పీటీసీ (చొప్పదండి) తదితరులు పాల్గొన్నారు. సుమారు వెయ్యిమంది బీసీ మేధావులు ఈ సభలో హాజరై, బీసీల రాజ్యాధికార సాధనపై చర్చించారు.

## యంగ్ బాయ్స్ యూత్ క్లబ్

### నూతన కార్యవర్గం

చొప్పదండి, సెప్టెంబర్14 (ప్రజా జ్యోతి):

చొప్పదండి పట్టణం లోని యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ షాబీర్ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడి గా కడారి మోహన్, ప్రధానకార్యదర్శి గా బోడిగె మహేందర్ గౌడ్, కోశాధికారిగా జాతరగొండ రాజశేఖర్, ప్రచార కార్యదర్శిగా బోడిగె రమేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గా ఎలిగేటి సంజీవ్, యం.డి జహీరొద్దీన్, గుంటి శ్యామ్, యం.డి ఖాజా అలీ, సింహాచలం కన్నయ్య, మంద చందు, జిట్ట కుమార్, బొడిగే శేఖర్ గౌడ్, రామోజు ప్రవీణ్, రాచర్ల లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు.



## సైనిక్ పాఠశాలలో "హిందీ దివస్"

చొప్పదండి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):

హిందీ దినోత్సవం సందర్భంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ఆదివారం "హిందీ దివస్" ఘనంగా నిర్వహించారు. హిందీ భాష ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపల్ కాళహస్తి, హిందీ ఉపాధ్యాయుడు శేఖర్ వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాల సంఘం నేతకు సన్మానం

చొప్పదండి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండల మాలమహానాడు అధ్యక్షుడు పిట్ట మనోహర్ ను ఆర్నకొండ ఆదర్శ యువజన సంఘం



సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ మాలల హక్కుల కోసం, అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్ర లోన్ మంజూరు చేస్తామని , లక్షల 25 వేల రూపాయలు స్వాహా చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి( సెప్టెంబర్ 14 )

ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ముద్ర లోన్ ఆఫీసర్ అని ఫోన్ చేసి అతనికి5 లక్షల రూపాయల లోన్ మంజూరి చేసి ఇస్తానని నమ్మబలికి ,ప్రాసెసింగ్ ఫీజు కింద అని పలు దఫాలు దాదాపుగా లక్ష 25 వేల రూపాయల మోసంతో స్వాహా



స్వాహా చేశాడని, బాధితులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అతనిపై ఆన్లైన్ లో కేసు నమోదు చేయనైనది ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.ఎవరైనా బాధితులు సైబర్ క్రైమ్ కు గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి వివరాలు నమోదు చేసినట్లయితే పట్టుకోవడానికి ఆస్కారం ఉంటుందని లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు.

## ఈనెల 16 న ఉత్తమ ఉపాధ్యాయులకుఅవార్డు ల పంపిణీ కార్యక్రమం

### మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 14

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఈనెల ఐదునసర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు ఎంపికైన ఉపాధ్యాయులకు మండల కేంద్రంలో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈనెల 16 మంగళవారం రోజున అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి



శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు

## కళాశాలల బంద్ కు బిఎస్ఎఫ్ మద్దతు

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి)

రాష్ట్రంలో కళాశాలలకు బకాయిపడ్డ ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని నేడు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్, 16వ తారీఖున తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి 8000 కోట్ల రూపాయలు, ఇప్పటికే టోకెన్ జనరేట్ చేసినటువంటి 1200 కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం మాత్రమే ప్రైవేటు విద్యాసంస్థల నిరసనకు మద్దతు తెలుపుతున్నామని, విద్యార్థులకు నష్టం చేసే చర్యలకు ప్రభుత్వంగాని, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు గానీ పూనుకుంటే ప్రతిఘటన చర్యలకు దిగుతామన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు

- **టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి**
- **టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ హోంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్, గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూశాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్బీఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని, హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణా ఇచ్చారు. ఆదివారం 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్, టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు, వేల్పుల శ్రీను, వెంకటేశ్వర్లు,



టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్, ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్, పెద్దినేని రాధాకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి108 సేవలు ఆదర్శనీయం

సత్తుపల్లి సెప్టెంబర్14(ప్రజా జ్యోతి)

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అద్భుతమైన 108 పథకం అప్పటినుండి, నేటి వరకు ఎందరో ప్రాణాలను కాపాడిన ఘనత 108కి దక్కింది అనటంలో అతిశయోక్తి లేదు. సత్తుపల్లి 108 ఎందరికో సత్వర సేవలు అందించి, ప్రాణాలను సైతం కాపాడిన ఘనత వారికే దక్కింది అనటానికి వారు చేసిన సేవలు ఆదర్శనీయంగా సమాజంలో నిలుస్తున్నాయి. ఒక ప్రాణాన్ని కాపాడాలని తపనతో, వారి స్థాయిని మించి డాక్టర్ ల సహాయ, సహకారాలతో వారికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలను కాపాడుతున్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలెట్ ఏకాంత చేసిన సేవలు సమాజంలో స్థిరంగా నిలుస్తున్నాయని, పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు కొనియాడుతున్నారు. మండల పరిధిలోని సదాశివుని పాలెం ఊరు బయట నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ సమీపంలో భీమవరం నుండి ద్విచక్ర వాహనంపై పంతంగి సుబ్బారావు మరో వ్యక్తి తో కలిసి ఆదివారం సత్తుపల్లి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో యూటర్న్ తీసుకుంటున్న కారును వెనక వైపు నుంచి సుబ్బారావుకు తీవ్ర గాయాలు అయ్యి ప్రాణాపాయిస్థితితో కొట్టుమిట్టాడుతున్నాడు. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది హుటా, హుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆయనకు గాయాలు అయిన చోట కుట్లు వేస్తూ, డాక్టర్ల సలహాలతో ఆక్సిజన్ అందిస్తూ మెరుగైన వైద్యం చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎప్పటికప్పుడు 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ సమాచారం అందిస్తూ అతను ప్రాణాపాయం నుంచి తప్పించారు. ఇంత సర్వీస్ చేస్తున్న వీరికి ఆ రహదారిలో వచ్చి పోయే ప్రజలు గొప్పగా ప్రశంసలు అందించారు.



## పెన్షనర్స్ కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి సెప్టెంబర్14(ప్రజా జ్యోతి)

సత్తుపల్లి డివిజన్లోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కళాభారతిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమెను వారు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పలు సమస్యలపై



ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు. పెన్షన్ సరిపోవటం లేదని, ఇంకా పెంచాలి అని, ఎన్నో సంవత్సరాలు ప్రభుత్వ సేవలు చేసి రెస్ట్ తీసుకుంటున్నామన, మాకు ఈ వయసులో ఎక్కువ డబ్బులు ఖర్చవుతాయని, మమ్మల్ని ఆదుకోవాలని ఆమెకి విన్నవించారు. ఆమె మాట్లాడుతూ గతంలోనే సీఎం రేవంత్ రెడ్డికి మీ విషయాన్ని గూర్చి పూర్తిగా చర్చించానని, మీ పెన్షన్ పెంచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అధైర్య పడవద్దు, కచ్చితంగా అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ కాలంలో డబ్బులు ఇవ్వలేక రిటైర్మెంట్2 సంవత్సరాలు పెంచారని, కానీ ఈ ప్రభుత్వం అలా చేయదు, మీ డబ్బులు మీకే ఇస్తుందని హామీ ఇచ్చారు. ఖజానా మొత్తం ఖాళీ చేసి, అప్పుల ఊబిలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారని, వడ్డీలు చెల్లించుకుంటూ, రాష్ట్ర ప్రజలకు ఏ లోటు రాకుండా సంక్షేమ పథకాలు అందజేస్తూ, ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం పెన్షనర్స్ లను ఎమ్మెల్యే దంపతులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ సభ్యులు ఉన్నారు.

## యువనేత రక్తదానం - మానవత్వానికి నిదర్శనం

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి:

మానవత్వమే మతమని చాటి చెప్పిన సంఘటన భద్రాచలంలో చోటు చేసుకుంది. చర్ల మండలం కుర్నపల్లి గ్రామానికి చెందిన గిరిజన మహిళ కోరం సమ్మక్క తీవ్ర అనారోగ్యంతో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆమె రక్తహీనతతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉందని గుర్తించి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని తెలపడంతో ఆమె భర్త నాగేశ్వరరావు సిపిఎం జిల్లా నాయకుడు కే. బ్రహ్మాచారిని సంప్రదించగా, వెంటనే స్పందించిన బ్రహ్మాచారి భద్రాచలం ఎస్ఎఫ్ఐ నాయకుడు కొప్పుల రవీందర్‌ను సంప్రదించారు.



ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా రవీందర్ ఆసుపత్రికి చేరుకొని తన రక్తాన్ని సమ్మక్కకు దానం చేసి ప్రాణదాతగా నిలిచారు. గిరిజన మహిళకు తన అమూల్యమైన రక్తాన్ని అందించిన రవీందర్‌ను సిపిఎం జిల్లా కమిటీతో పాటు పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు హృదయపూర్వకంగా అభినందించారు. "ప్రజల కోసం చేసే సేవే నిజమైన రాజకీయ సేవ" అన్న తత్వాన్ని సిపిఎం శ్రేణులు ప్రతిరోజూ ఆచరిస్తూ మారుమూల గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే రోగులకు రక్తాన్ని అందించి అనేక ప్రాణాలను కాపాడుతున్నాయి. మన చిన్న సహాయం ఎవరి ప్రాణాన్నో కాపాడగలదు. ఇది సేవా కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి మనిషి మానవత్వం ప్రదర్శించాల్సిన కర్తవ్యం" అని రక్తదానం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకుడు కొప్పుల రవీందర్ పేర్కొన్నారు.

## బీసీల 42% రిజర్వేషన్స్ సాధన కె ఆమరణ నిరహారా దీక్ష

### నారాయణ వరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం ఖమ్మం నగరంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్‌లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 26న తెలంగాణ రైతంగా సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ఆమెను స్పూర్తిగా తీసుకొని బీసీల కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్నట్లు శ్రీనివాస్ ప్రకటించారు. బీసీల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం అని ఇక పోరాటం చేయకపోతే బీసీల తలరాతలు మారవని అటో, ఇటో తేల్చుకోవాల్సిన సమయం అసన్నమైంది అని అన్నారు. భవిష్యత్ తరాల కోసం ఈ పోరాటంలో అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూలి రెండు దశాబ్దాలుగా బీసీల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని ఇక వెనకడుగు వేయబమని శ్రీనివాస్ తీసుకుని నిర్ణయం చాలా గొప్పదని శ్రీనివాస్ కి మద్దతుగా రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సంఘం నాయకుల్ని సమీకరిస్తానని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు మాట్లాడుతూ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్



సాధించడం ద్వారా భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుందని అందుకోసం శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం ఖమ్మం జిల్లాలో ఒక పెను విప్లవానికి దారి తీయాలని ఈ పోరాటంలో నిత్యం తన వెంటే ఉంటామని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు తేలూరి రమేష్ మాట్లాడుతూలి ఈ ఉద్యమంలో ఈ పోరాటంలో విద్యార్థులు యువత పెద్ద ఎత్తున కదిలి రావాలి అన్నారు, ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూలి పెద్ద ఎత్తున బీసీలను సమీకరించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి శివ నాగేశ్వరరావు ఖమ్మం పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మూడేపల్లి వెంకటాచారి, అమృతం మల్లికార్జున, కూరపాటి సతీష్ బొల్లికొండ వెంకన్న, గడ్డంభాను కృష్ణమూర్తి, కమర్థపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ క్యాస్ట్ ఏరియా లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి..

చంద్రుగొండ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో సిపిఎం పార్టీ స్థానిక సమస్యలు పరిష్కరించాలని సమస్య ఉన్న దగ్గరే కూర్చోని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ పెద్దిని. వేణు మాట్లాడుతూ పాలకులు నిధులు కేటాయింపు చేస్తున్నారని ఒకపక్క చెబుతూనే దళిత కాలనీలలో సమస్యలన్నీ అలాగే ఉన్నాయని అన్నారు. గుర్రాయి గూడెం రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేసినప్పటికీ డ్రైనేజీ లో నుంచి చుక్క నీరు కూడా



బయటకు పోవట్లేదని, వర్షం వస్తే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రాయి.రాజ పాల్గొన్నారు...

## జర్నలిస్ట్ సాంబ పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

ఇల్లందు, సెప్టెంబర్ 14, ప్రజాజ్యోతి:

ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో వెన్నబోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. ఈనెల 11న కొనిజర్లలో వార్త సేకరిస్తున్న సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ ఆదివారం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జెకె కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని పిఏసిఎస్ వద్ద యూరియా అందక ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని ఈనెల11న అడిగి తెలుసుకుంటున్న సాంబశివరావును పోలీసులు అడ్డుకున్నారన్నారు. ఎటువంటి వివాదం లేనప్పటికీ టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు, జిల్లా కెమెరామెన్ నాగరాజు, టెక్నికల్ బాధ్యునిపై కేసులు బనాయించడం దారుణం పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. ఆ సర్వసాధారణమే అని తెలిపారు. అయినప్పటికీ ఆ విషయాలను మరిచిన పాలకులు జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించడం శోచనీయమన్నారు.



క్రమంలో కొనిజర్ల లో కూడా యూరియా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాలను ప్రభుత్వానికి చేరవేసేందుకు బ్యూరో సాంబశివరావు ప్రయత్నం చేయడం నేరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని, తప్పులను ఎత్తిచూపుతూ వార్తలు ప్రసారం చేయడం ఇప్పటికైనా వారిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ నాయకులు రాజశేఖర్, సంతోష్, డానియల్, రాధాకృష్ణ, శేషు, నందు, వీరన్న, రవి, శివ, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం చల్లాడి పాల్ రాజ్ ఆవేదన

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి: ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ వాపోయారు. ఆదివారంస్థానిక అయ్యప్ప కాలనీలో నిర్వహించిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో జారీ చేసిన జి.ఓ. 99 ఎస్సీ వర్గీకరణ పేరుతో 58 కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను పట్టించుకోకుండా, జస్టిస్ షమీమ్ అక్తర్ కమిటీ నివేదికను అసెంబ్లీ సభ్యులందరికీ అందించకుండానే ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ఈ వర్గీకరణ కారణంగా మాల కులంతో పాటు ఎస్సీ సమాజంలోని 58 కులాలకు విద్యలో, ఉద్యోగాల్లో, అలాగే ప్రమోషన్లలో అవకాశాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ విధానంలో కూడా ఈ కులాలకు పూర్తి స్థాయి అన్యాయం జరుగుతోందని, ఇంతవరకు ఎస్సీలకు వెన్నుదన్నుగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందనే భావన రాష్ట్రంలోని 40 లక్షల మాల సమాజంలో పెరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే కల్పించుకొని మంత్రివర్గ ఉపసంఘం ద్వారా మాల ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయం చేయాలని పాల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శాంతిరాజు, చీకటి దసింబాబు, దేగల శివ, బర్ల రామకృష్ణ, నానిబాబు, రాజు, సామ్యూల్, కొండ, శ్రీను తదితరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.

## పెద్దమ్మతల్లి దర్శనానికి భక్తుల రద్దీ

పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి:

కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలోని కనకదుర్గ దేవస్థానంలో (పెద్దమ్మగుడి) ఆదివారం భక్తులు అధిక



సంఖ్యలో దర్శనార్థం తరలివచ్చారు. ఉదయం నుండే పరిసర గ్రామాల తోపాటు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు చేరి బోనాలు సమర్పించారు. ఆలయంలో అభిషేకాలు, వాహనపూజలు, అన్నప్రాశనాలు నిర్వహించగా, భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ప్రత్యేక దర్శనం, ఉచిత పులిహోర, మంచినీటి వసతులను పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పర్యవేక్షించారు.

## రాహుల్ విజ్ఞాన్ లో ఘనంగా హిందీ దివాస్

చర్ల , సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి ):

చర్ల మండల కేంద్రంలో గల స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఆదివారం హిందీ దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థుల సమక్షంలో శనివారం రోజున



ఘనంగా హిందీ దివాస్ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు, ఉప ప్రధానోపాధ్యాయులు ఎంవీఎల్ నరసింహారావు లు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని గురించి హిందీ అధ్యాపకులు వి. శ్రీధర్ మాట్లాడుతూ హిందీ భాష భారత దేశంలో అత్యధికులు మాట్లాడే భాషగా అని అన్నారు . అనంతరం హిందీ అధ్యాపకురాళ్ళు పి.చైతన్యశ్రీ, వై.సంధ్య లు మాట్లాడుతూ హిందీ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి చెందినదిగా హిందీ భాషను వర్ణించారు హిందీ అనగా పర్షియన్ కానుక అని అర్థమని హిందీ భాషలో మాట్లాడుతూ "హిందీ పడన ఔర్ పడాన హమారా కర్తవ్య హై " అని హిందీ భాషను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎస్ సునీత, పి రమాదేవి, లావణ్య, బోస్, మాధురి ,సౌజన్య ,స్వాతి, శ్రావణి ,రాజా తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవ,కిలారు బృందం

పాల్వంచ(రూరల్ ), సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి:

పాల్వంచ మండలం పరిధిలోని ఉల్వనూరు, లక్ష్మీదేవి పల్లి, రేగులగూడెం గ్రామాల్లో వనమా రాఘవ, కిలారు బృందం పర్యటించి ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్థులు



సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వజ్జ బాబు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. గుండగాని అరవయ్య, కరగపల్లి దీప్తి, గుర్రం రాములమ్మ, గొగ్గల రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికలపై చర్చించారు.

## రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది

**కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది**
**రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం**
**రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు**

దేవరకొండ, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)

ఒక్క సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా పుస్తకాలు లైన్లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.... ఒక్క యూరియా బస్తా కుడా దొరకని పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది అని ఆయన అన్నారు.రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వలో చలనం లేదు అని ఆయన ఆరోపించారు.అటు రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఇటు దేవరకొండ నియోజకవర్గం లో యూరియా కొరత ఉంది అని తెలిపారు. పిఎసిఎస్ కేంద్రాల వద్ద యూరియా కోసం రాత్రంబవళ్ళు తిండి నిద్రా హారాలు మాని రైతులు పడిగాపులు కాసిన పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు అని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని రైతులు బాధపడుతున్నారు అని ఆయన అన్నారు .కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితులు ఉన్నాయో కాంగ్రెస్ పార్టీ వచ్చాక మళ్ళీ అవే పరిస్థితులు వచ్చాయి అని ఆయన తెలిపారు.వరి పొట్ట దశకు వస్తున్నది..ఈ రెండు మూడు రోజుల్లో యూరియా అందకపోతే దిగుబడి రాదు. రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది అని ఆయన స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనాడు అనేక ఆగం మాటలు మాట్లాడినారు,మాది రైతు ప్రభుత్వం అని మోసం మాటలు చెప్పారు.కాని ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగ మారింది అని ఆయన అన్నారు.2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు అని ఆయన అన్నారు.15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు అని ఆయన అన్నారు.వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు.వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.ఒక్క యూరియా బస్తా ఇయ్య చాతకాదు కానీ లక్ష యాభై వేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రంట్ చేస్తా అంటాడు,రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్య చేత కాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుత అంటాడు రేవంత్ రెడ్డి,హామీల అమలు గురించి అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండు అని మాట్లాడుతున్నారు అని ఆయన అన్నారు.మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది,ఇప్పటి కైనా కమిషన్ లు తీసుకునుడు ఢిల్లీకి మూటలు పంపుడు లాంటి పనులు, బుడ్డర ఖాన్ మాటలు మాట్లాడటము అపి పాలనా మీద ద్రుష్టి పెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయమని డిమాండ్ చేశారు.



## యాచకులు నిర్లక్ష్యంతో మరణిస్తే చర్యలే

**బెగ్గర్ హోమ్‌లు జైళ్లలా ఉండరాదు**
**యాచకులకు వైద్య పరీక్షలు తప్పనిసరి**
**బిచ్చగాళ్ల వసతి గృహాలపై సుప్రీం తీర్పు**
**ఆరు నెలల్లో మార్గదర్శకాలు అమలు చేయండి**

దేశవ్యాప్తంగా ఉన్న యాచకుల వసతి గృహాలు (బెగ్గర్ హోమ్‌లు) శిక్షా కేంద్రాలుగా కాకుండా, గౌరవప్రదమైన పునరావాస కేంద్రాలుగా మారాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇవి జైళ్లను తలపించేలా ఉండకూడదని, నివాసితుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే అది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తేల్చిచెప్పింది. ఢిల్లీలోని లంపూర్ బెగ్గర్ హోమ్‌లో కలుషిత నీటి కారణంగా నివాసితులు మరణించిన ఘటనపై విచారణ జరిపిన జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ చారిత్రక ఆదేశాలు జారీ చేసింది. "బెగ్గర్ హోమ్‌ల పాత్ర శిక్షించేలా కాకుండా, బాధితులను కోలుకునేలా చేసి, వారిలో నైపుణ్యాలు పెంచి, తిరిగి సమాజంలో



కలిసేలా చేసేదిగా ఉండాలి. 'హోమ్' (ఇల్లు) అనే పదానికే భద్రత, గౌరవం, సంరక్షణ అనే అర్థాలున్నాయి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అధిక జనాభా, అపరిశుభ్రత, వైద్య సదుపాయాల లేమి వంటి పరిస్థితులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును కాలరాయడమేనని కోర్టు పేర్కొంది. పేదరికాన్ని నేరంగా చూసే వలసవాద చట్టాల వారసత్వాన్ని విడిచిపెట్టి, సామాజిక న్యాయం అందించే ప్రదేశాలుగా ఈ హోమ్‌లను మార్చాలని సూచించింది. ఈ సందర్భంగా దేశంలోని అన్ని బెగ్గర్ హోమ్‌లకు వర్తించేలా సుప్రీంకోర్టు పలు కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. హోమ్‌లో చేరిన ప్రతి వ్యక్తికీ 24 గంటల్లోగా తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలి. ప్రతినెలా ఆరోగ్య తనిఖీలు చేయడంతో పాటు, అంటువ్యాధులు ప్రబలకుండా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పరిశుభ్రమైన తాగునీరు, మరుగుదొడ్లు, కీటకాల నివారణ వంటి చర్యలు చేపట్టాలి. పోషకాహార నిపుణుడి పర్యవేక్షణలో నాణ్యమైన భోజనం అందించాలి. హోమ్‌లలో పరిమితికి మించి జనాభా ఉండకుండా చూడాలి. సరైన గాలి, వెలుతురు ఉండేలా వసతులు కల్పించాలి. నివాసితులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వారికి అర్థమయ్యే భాషలో చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించాలి. మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక, సురక్షితమైన వసతులు ఉండాలి. భిక్షాటన చేస్తూ దొరికిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ సంస్థలకు తరలించాలి. హోమ్‌ల పర్యవేక్షణకు కమిటీలను ఏర్పాటు చేయాలి. ఎవరైనా నివాసి నిర్లక్ష్యం కారణంగా మరణిస్తే, వారి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడంతో పాటు, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ మార్గదర్శకాలను ఆరు నెలల్లోగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. వీటికి సంబంధించి ఒక ఉమ్మడి విధానాన్ని మూడు నెలల్లోగా రూపొందించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు సూచించింది. తీర్పు కాపీలను తక్షణమే అమలు చేసేందుకు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

# భారత్ ఏకపక్ష విజయం

మొదటిపేజీ తరువాయి..

పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు స్లోగా ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. తిలక్ వర్మ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను మొహమ్మద్ నవాజ్ నేలపాలు చేశాడు. కానీ ఆ మరుసటి ఓవర్‌లో తిలక్ వర్మను సైమ్ అయుబ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి శివమ్ దూబే రాగా.. సూర్య క్విక్ సింగిల్స్, డబుల్స్‌తో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సైమ్ అయుబ్ బౌలింగ్‌లో శివమ్ దూబే భారీ సిక్సర్ బాదగా.. సూర్య మరో భారీ సిక్సర్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. కానీ ఈ నిర్ణయం వారికి ప్రతికూలంగా మారింది. పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ ముందు 128 పరుగులు లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు మొదటి ఓవర్ నుంచే దారుణమైన పరిస్థితికి వెళ్లిపోయింది. హార్దిక్ పాండ్యా మొదటి ఓవర్లోనే సయిామ్ ఆయుబ్ ను సున్న పరుగుల వద్ద ఓట్ చేయగా.. ఆ తర్వాత ఓవర్‌లో జస్ప్రీత్ బుమ్రా మహ్మద్ హారిస్‌ను పెవిలియన్‌కు పంపించారు.

ఈ దెబ్బతో పాకిస్తాన్ జట్టు ఇన్నింగ్స్ మొత్తం కోలుకోలేకపోయింది. కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా కూడా రాణించలేకపోయాడు. పాకిస్థాన్ జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా నుంచి ఓ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ను ఆశించారు. అయితే సల్మాన్ ఆఘా ఆట తీరు తీవ్ర నిరాశ కలిగించింది. ఒక దశలో సున్నా పరుగుల వద్ద ఎల్బీడబ్ల్యూగా ఔట్ అయినట్లు అంపైర్ ప్రకటించినా.. రివ్యూ తీసుకుని బతికిపోయాడు. కానీ సల్మాన్ పేలవమైన ఫామ్ కొనసాగింది. 12 బంతులు ఆడి కేవలం 3 పరుగులు మాత్రమే పట్టిన అద్భుతమైన క్యాచ్‌తో పాక్ కెప్టెన్ ఇన్నింగ్స్ ముగిసింది.ఆసియా కప్ టోర్నమెంట్ లో పాకిస్థాన్ కెప్టెన్‌గా జట్టుకు మార్గనిర్దేశం చేయాల్సిన సల్మాన్ అలీ ఆఘా.. వ్యక్తిగతంగానూ, జట్టుకు కూడా బరువుగా మారారని విమర్శలు



చేసి టెస్ట్ మ్యాచ్‌ను తలపించే స్లోగా ఇన్నింగ్స్ ఆడాడు. చివరకు అక్షర్ పటేల్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడగా.. అభిషేక్ శర్మ సల్మాన్ అలీ ఆఘా దారుణంగా ఆడుతున్నాడు. ఆయన ఒమన్ తో జరిగిన మొదటి మ్యాచ్‌లో సున్నా పరుగులకు ఔట్ అయ్యాడు. వస్తున్నాయి. పాకిస్థాన్ పతనానికి ఆయన పేలవమైన బ్యాటింగ్,బాధ్యరాహిత్యమే ప్రధాన కారణమని తెలుస్తోంది.

# కుండపోత

మొదటిపేజీ తరువాయి..

బాలానగర్, మాదాపూర్, కుత్బుల్లాపూర్, బేగంపేట, ఉప్పల్, ఎల్బీనగర్, పంజాగుట్ట, అమీర్ పేట, ఖైరతాబాద్, హయత్ నగర్ సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నల్గొండ, యాదాద్రి భువనగిరి, మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణ జిల్లాలను దట్టమైన మేఘాలు కమ్మేస్తున్నాయి. సెంట్రల్ ఏపీ ఇప్పుడు చురుకుగా మారింది. ఏపీ నుంచి ఉపరితల ఆవర్తనం తూర్పు తెలంగాణలోకి



సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, రంగారెడ్డి, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కొన్ని గంటలపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్పా ఇండ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. ముఖ్యంగా నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు భారీ వర్షాలతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. వర్షాలు కురవనున్న కదులుతోంది. దాని ప్రభావంతో తెలంగాణలో శనివారం మధ్యాహ్నం నుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో సాయంత్రం తరువాత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో రైతుల పంట పొలాలు నీట మునిగే అవకాశాలున్నాయి. మూసీ నది, హిమాయత్ సాగర్ జలాశయాలకు వరద కొనసాగుతోంది. అవి ఇదివరకే నిండుకుండలా మారాయని తెలిసిందే.

మరోవైపు ఏపీలో నాలుగు రోజులు పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఉరుములతో కూడిన వర్షాలు పడేటప్పుడు చెట్ల కింద, పాత భవనాల కింద తలదాచుకోరాదని సూచించారు. సెప్టెంబర్ 15న ఏపీలోని అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలోనే ఆసిఫ్ నగర్‌లో తీవ్ర విషాదం వెలుగు చూసింది. అఫ్జల్ సాగర్ కాలువాలో పడి ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే, పోలీసులు, అధికారులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరకున్న పోలీసులు గల్లంతైన వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందిన మామ, అల్లుడిగా గుర్తించారు. ఇక గల్లంతైన వారి ఆచూకీ గుర్తించేందుకు రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది. నాలా సరివాహక ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే భారీగా కురిసిన వర్షంతో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగడంతో గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్టు తెలుస్తోంది. ఆదివారం (సెప్టెంబర్ 14న) సాయంత్రం 5 గంటల నాటికి గుంటూరులో 81 మిల్లీ మీటర్లు, పల్నాడు జిల్లా తుర్లపాడులో 54.5 మిల్లీ మీటర్లు, పెద్దకూరపాడులో 40.2 మిల్లీ మీటర్లు, గుంటూరు జిల్లా వంగిపురంలో 39.5 మిల్లీ మీటర్లు, కోనసీమ జిల్లా ముక్కములలో 39 మిల్లీ మీటర్లు చొప్పున వర్షపాతం నమోదైందని తెలిపారు. గత మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్రలో పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాదిన పలు రాష్ట్రాలను ఆకస్మిక వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, కాశ్మీర్ సహా పలు రాష్ట్రాల్లో వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల కొండ చరియలు విరిగి పడుతున్నాయి. పలుచోట్ల రోడ్లు బ్లాక్ కావడంతో ప్రయాణాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కొన్ని రోజులక కిందట యమునా నది ప్రమాదకర స్థితిలో ప్రవహించింది. పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి నేడు నైరుతి రుతుపవనాలు ఉపసంహరించుకున్నాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. సెప్టెంబర్ 17న సాధారణ తేదీకి బదులుగా మూడు రోజుల ముందే సెప్టెంబర్ 14, 2025న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు వెళ్లిపోమాయి. సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో పశ్చిమ రాజస్థాన్‌పై యాంటీ–సైక్లోనిక్ అభివృద్ధి చెందింది. గత వరుసగా 5 రోజులుగా ఈ ప్రాంతంలో వర్షపాతం లేదు. మధ్య ట్రోపోస్పియర్ వరకు ఈ ప్రాంతంలో వాతావరణంలో తేమ తగ్గింది. రెండు, మూడు రోజుల్లో పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా ఉపసంహరించుకోనున్నాయి.

# ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దుస్థితి

**పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి దారుణం**
**రేవంత్‌కు దమ్ముంటే రాజీనామా చేయించాలి**
**"గద్వాల గర్జన" సభలో కేటీఆర్ డిమాండ్**
**బీఆర్ఎస్‌లో భారీగా కాంగ్రెస్ నేతల చేరిక**

గద్వాలలో జరిగిన "గద్వాల గర్జన" సభలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు. సభలో భారీగా హాజరైన ప్రజల మధ్య మాట్లాడుతూ, రేవంత్ రెడ్డికి దమ్ముంటే.. కాంగ్రెస్‌లోకి చేరిన పదిమంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. "ప్రజల విశ్వాసాన్ని, ఆశల్ని తుంగలో తొక్కి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మార్చిన ఎమ్మెల్యేలపై ప్రజల కోర్టు తీర్పు తప్పదు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఏ పార్టీకి చెందారో చెప్పలేని దుస్థితిలో ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. "పదిమంది ఎమ్మెల్యేలు తమ స్వార్థం కోసం పార్టీ మారారు. వారి లక్ష్యం ప్రజాసేవ కాదు, ఆస్తుల పెంపుదలే. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశాన్ని సుప్రీంకోర్టు కూడా సీరియస్‌గా తీసుకుంటోంది. ఉపఎన్నికలు తప్పవు. ప్రజలే బుద్ధి చెబుతారు" అని కేటీఆర్ అన్నారు.ద్వాల సభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు కేటీఆర్. తెలంగాణ ఉద్యమంలో గద్వాల ముందు నడిచింది. కేసీఆర్ నాయకత్వంలో జిల్లా హోదా, మెడికల్ కాలేజీ, తుమ్మిళ్ల ప్రాజెక్టు వంటి అభివృద్ధి సాధ్యమైందని కేటీఆర్



పేర్కొన్నారు.బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని మండిపడ్డారు కేటీఆర్, "పేదల కోసం కాంగ్రెస్‌లోకి వెళ్లానంటారు. అయితే... రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ?. ఆడబిడ్డలకు స్కూటీలు ఎక్కడ?. దళితబంధు 20 లక్షలు ఎక్కడ. బీసీలకు 42% రిజర్వేషన్ హామీ ఏమైంది అని అని వరుస ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతూనే, కాంగ్రెస్ గూటికి చేరడం దారుణం. అది ఓటు వేసిన ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. "యూరియాను బ్లాక్‌లో అమ్ముకునే స్థాయికి కాంగ్రెస్ దిగజారింది. గ్రూప్–1 ఉద్యోగాలు అమ్ముడయ్యాయి. ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ దుర్వినియోగం చేసింది. కాంగ్రెస్‌లో చేరాల్సి వస్తే రైలుకింద తల పెడతా" అన్న గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఇప్పుడు సభకు రాకపోవడం ఏమిటి? అని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నామని చెబుతూనే, సీఎం రేవంత్ రెడ్డి చెప్పినదానికి కట్టుబడటం ప్రజలను మోసం చేయడమే అని వ్యాఖ్యానించారు. "రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనకబడింది. మళ్లీ యూరియా కష్టాలు, కరెంటు కోతలు తిరిగొచ్చాయి. కేసీఆర్ వేశిన పునాది, తెచ్చిన అభివృద్ధిని కాంగ్రెస్ దెబ్బతీసింది. కరోనా టైంలో కూడా రైతుబంధు అందించింది కేసీఆర్ ప్రభుత్వం. కానీ ఇప్పుడు విద్య, సంక్షేమ రంగాల్లో పూర్తిగా వైఫల్యం చోటుచేసుకుంది. రాష్ట్రంలోని గురుకులాల స్థితిగతులు చూడు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ పరిపాలన విఫలమైంది" అని కేటీఆర్ విమర్శించారు. తుమ్మిళ్ల ప్రాజెక్టును పూర్తి చేసి, ఉమ్మడి పాలమూరు జిల్లాలో 18.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాం. 22 నెలలు అయినా ఇప్పటిదాకా నిర్మాణ పనులను కొనసాగించకుండా గట్టు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పండబెట్టిందని అన్నారు. ఉపఎన్నికలు వస్తే ఎవరి సత్తా ఏమిటో తేలుతుందని.. కానీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు కేటీఆర్. గద్వాల మున్సిపాలిటీపై గులాబీ జెండా కచ్చితంగా ఎగరాలి అని బీఆర్ఎస్ కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన మాజీ మంత్రి

మొదటిపేజీ తరువాయి..

కోసం.. రోజులతరబడి ఎదురుచూస్తున్నారు రైతులు.. అదిగో ఇదిగో అనడమే తప్ప.. రైతుల అవసరాలకు సరిపడా యూరియా మాత్రం అందడం లేదని.. డిమాండ్ ఉన్నా.. ఆ స్థాయిలో రైతులకు యూరియా ఇవ్వడం లేదని అన్నదాతలు



పేర్కొంటున్నారు. ముఖ్యంగా.. తెలంగాణ రైతులకు యూరియా కష్టాలు అన్నీ ఇన్నీ కావు%ొ% చిన్న రైతు, పెద్ద రైతు అన్న తేడా లేకుండా అందరూ ఇబ్బందులు పడుతున్నారు. రైతులతోపాటు.. ప్రజాప్రతినిధులకు సైతం యూరియా తిప్పలు తప్పడం లేదు.. తాజాగా.. యూరియా కోసం ఓ మాజీ మంత్రి గంటల తరబడి క్యూలో నిలబడటం చ ర్చ నీ య ాం శ ం గా మారింది.యూరియా కోసం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ స్వయంగా క్యూలైన్ లో నిలబడ్డారు.. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలోని గుండ్రాతిమడుగు సొసైటీ దగ్గర చోటుచేసుకుంది.. యూరియా కోసం సత్యావతి రాథోడ్.. పట్టాదారు పాస్ బుక్ తో ఉదయాన్నే రైతులతో కలిసి క్యూలైన్‌లో నిల్చున్నారు. కాగా.. యూరియా కోసం వందలాది మంది రైతులు అక్కడే పడిగాపులు కాస్తున్నారు. వారితో కలిసి మాజీ మంత్రి క్యూలో నిలబడ్డారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## పాకిస్థాన్‌లో జల విలయం..

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో 220 మంది పైగా మృది చెందినట్టు పాకిస్థాన్ ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఈ వరదల్లో పలువురు గాయపడ్డారు. మరికొందరు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించాయి. వర్షాల దాటికి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ



జల విలయంతో ఈ విధ్వంసం జరిగినట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతాల్లో పరిస్థితి భయంకరంగా వుంది. మరణాల సంఖ్య ఊహకు అందనంగా వుంటుందని భయపడుతున్నారు. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు దెబ్బతిన్నాయి. మరికొన్ని నీటితో కొట్టుకుపోయాయి. పలువురు ఇల్లు కోల్పోయి రోడ్డునపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ మొత్తం పర్వతలు, లోయలు అచ్చం జమ్మూ కాశ్మీర్ పోలీ ఉంటుంది. దీంతో అక్కడ వర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా వరదదాటికి వంతెనలు సైతం కొట్టుకుపోవడంతో బాధితులకు సహాయకచర్యలు అందించడంలో జాప్యం జరుగుతోంది. ఇక పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని బల్టిస్థాన్ హైవే సహా పలు రహదారులు జలదిగ్భంధంలో వున్నాయి. నీరు తగ్గితేగానీ అక్కడి పరిస్థితిని అంచనా వేయలేమంటోంది అక్కడి ప్రభుత్వం .

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967